

4లో

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా
# ప్రోత్సహించండి

"యూఎస్ ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు


WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 25, 2025 | సంపుటి - 21 | సంచిక 188 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





హైదరాబాద్
స్థానిక సంస్థల ఎన్నికకు
## షెడ్యూల్ విడుదల

ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది.

అక్రిడేషన్లు మరో 3నెలలు
## పొడిగింపు




హైదరాబాద్, నినాదం:
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచార రశ్యాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్, నినాదం:
ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.



టన్నెల్ వద్ద సహాయకచర్యలు
# కొనసాగించాలి

- సీనియర్ ఐఏఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- సీఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ ఘటన పురోగతిపై సమీక్ష

హైదరాబాద్,మార్చి24(నినాదం):
ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి24(నినాదం):
ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు.


▸▸తరువాయి 2లో


ఆర్ఎస్ఎస్ నీడలో
## దేశీయ విద్య
జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ, నినాదం:
భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహులగాంధీ పాల్గన్నారు.






పేరెంట్స్ ఇన్విజిలేషన్‌లో
## కూతురి పరీక్ష

కోరుట్లలో టెన్త్ ఎగ్జామ్ తీరిది

కోరుట్ల, మార్చి 24(నినాదం):
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రహసనంగా మారాయి. కోరుట్లలోని ఓ 10వ తరగతి కేంద్రంలో విద్యార్థిని పరీక్ష రాస్తున్నారు. సరిగ్గా అదే పరీక్ష కేంద్రంలో సదరు విద్యార్థిని తల్లిదండ్రులు ఇన్విజినేషన్ లో ఉన్నారు. ఈ విషయం తెలిసిన పేరెంట్స్ అవాక్కయ్యారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారి దురుద్దేశంతోనే పేరెంట్స్ ఇద్దరికీ కూడా వారి అమ్మాయి పరీక్షలు రాస్తున్న స్కూల్లోనే ఇన్విజిలేటర్ గా వేశారని పేరెంట్స్ ఇతర విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.

వివాదాస్పద ఎంఈఓ.
సంబంధిత ఎంఈఓ ఇప్పటికే ఎంతో వివాదాస్పదుడిగా పేరుంది. తమ టీచర్ల పిల్లలకు కాపీలు కొట్టించే దురుద్దేశంతోనే ఇలా డ్యూటీలు వేశాడని ఇతర విద్యార్థులు, పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. ఇదే ఎంఈఓ గతంలో ఒక స్కూల్ చాక్ పీస్ ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని సస్పెండ్ అయ్యారు. కానీ పలుకుబడితో సస్పెన్షన్ క్యాన్సల్ చేసుకొని ఇక్కడే విధులు నిర్వహిస్తూ ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తుననే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


▸▸తరువాయి 2లో


ఆచరణసాధ్యమైన
## హామీలు ఇవ్వండి

ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా

- అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్, (నినాదం):
ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి.. ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దే శించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు.


▸▸తరువాయి 2లో





బెట్టింగ్ యాప్
## ఓనర్లపై కేసు

- పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల



హైదరాబాద్, నినాదం:
సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు.
జంగిల్ రమ్మీ డాట్ కామ్, ఏ 23, యెలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్,



### పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు.

అధికార విధులకు
## దూరంగా జస్టిస్ వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, నినాదం:
అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది.



ఎంపీలకు భారీగా
## పెరిగిన వేతనాలు

- కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం
- పెనన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ, నినాదం:
పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం.

## కత్తులు
నూరుతున్న పార్టీలు
పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ




హైదరాబాద్, నినాదం:
తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

పదో తరగతి ప్రశ్నాపత్రం
## లీకేజీపై అధికారుల విచారణ

పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్, నినాదం:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు.

పల్లెల్లో పడకేసిన
# పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్, (నినాదం):
కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు



త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబై నామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

### టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగించాలి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.






## పేరెంట్స్ ఇన్విజిలేషన్‌లో కూతురి పరీక్ష

విద్యార్థుల రక్తసంబంధికులకు కానీ, ఆ విద్యార్థి చదువుతున్న స్కూల్ ఉపాధ్యాయులకు గాని డ్యూటీ వేయొద్దని విద్యాశాఖ నిబంధనలు చెబుతున్నప్పటికీ వాటన్నిటిని పక్కనపెట్టి ఏకంగా ఆ విద్యార్థి తల్లిదండ్రులకే ఆ స్కూల్లో డ్యూటీలు వేయడం ఎంఈఓ పనితీరును తెలియజేస్తున్నది. తనకు మామూలు ఇచ్చిన ప్రైవేట్ స్కూల్లోకి అనుకూలంగా ప్రవర్తిస్తూ మామూల్లివ్వని స్కూళ్లపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం సర్వసాధారణం అయిపోయింది. పట్టణంలోని జిఎంఎస్ పాఠశాలలో కూతురు ఉన్న ఎగ్జామ్ సెంటర్లోనే తల్లిదండ్రులకు డ్యూటీ వేయడం ఉపాధ్యాయులతో పాటు పట్టణ ప్రజలను విస్మయానికి గురిచేసింది. తోటి ఉపాధ్యాయులకు తెలిసినా ఎవ్వరు కూడా ఏమీ అనలేని పరిస్థితి ఉంది. ఈ విద్యాశాఖ అధికారిని ఎదిరించే సాహసం చేయలేక పోయారు. కాగా డ్యూటీ పడ్డ ఉపాధ్యాయులు తమ సంబంధికులు ఎవరు ఈ సెంటర్లో లేరని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ వారు ఇవ్వకుండానే డ్యూటీ చేస్తున్నారు. ఎంఈఓ, సెంటర్ ఇంచార్జ్ ఆ ఉపాధ్యాయులకు సంబంధించిన వారు ఎవరైనా పరీక్ష సెంటర్లో ఎగ్జామ్ రాస్తున్నారా లేదో క్రాస్ చెక్ చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ ఎలాంటి పర్యవేక్షణ లేకుండా చెక్ చేయకుండా నిర్లక్ష్యంతో డ్యూటీలు వేస్తూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విషయమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.



## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసు

తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

### పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

## పల్లెల్లో పడేకేసిన పాలన

ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే ఆదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇండిగో విమానం ఆలస్యం..

**సెటైర్లు వేసిన హర్షా భోగ్లే**

న్యూఢిల్లీ, :

ఇండిగో విమానయాన సంస్థ మరోసారి విమర్శలు ఎదుర్కొంది. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే ఆ సంస్థపై తనదైన శైలీలో సెటైర్లు వేశారు. ఆయన ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడమే అందుకు కారణం. ఏదో ఒక రోజు ఇండిగో సిబ్బందిని భోజనానికి పిలుస్తాను.. ఆహారం సిద్ధమయ్యే వరకూ, టేబుల్ రెడీ చేసే వరకూ బయటే ఎదురుచూడమని చెబుతాను అంటూ హర్ష ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై ఇండిగో స్పందించింది. వీల్‌చైర్ వినియోగదారులు విమానం ఎక్కేందుకు ప్రాధాన్యత ఇవ్వడమే ఆలస్యానికి కారణమని తెలిపింది. ఆలస్యానికి చింతిస్తున్నామని.. ఈ విషయానికి తమ వద్దకు తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.



## నగరంలో వరుస హత్యలపై హడల్

**పట్టపగలే లాయర్ హత్య**

హైదరాబాద్ :

నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.

## బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

**తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి**

హైదరాబాద్ :ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడిరది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

**ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు**

హైదరాబాద్, : మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**
**వడగళ్ల వానలతో స్వల్ప ఊరట**

ఆదిలాబాద్ :

ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగ మరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్టులో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగక ముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.



## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## కత్తులు నూరుతున్న పార్టీలు

ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయ మయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిరదని బిఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడిరది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది.



అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్బంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢల్లీ పోలీసు కమిషనర్ ఢల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు-సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడిరచింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

# ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిని నివారించడానికి కృషి చేయాలి

**డోర్నకల్/మరిపెడ మార్చ్ 24(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 24 మార్చి, 2025 %-%ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రపంచ క్షయ వ్యాధి థీమ్ మరియు ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం అనేది 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం,ఇది క్షయవ్యాధి (టీ బీ) నియంత్రణలో సాధించిన విజయాలను గుర్తుచేసుకో వడానికి మరియు గౌరవించడానికి ఉద్దేశించబడింది.క్షయవ్యాధి మరియు దాని యాంటీమైక్రోబయల్ నిరోధకతను వీలైనంత వరకు నిర్మూలించడానికి నిరంతరం పెరుగుతున్న ఉద్యమంలో చేరాలని కూడా ఇది ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుంది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ప్రపంచానికి మరణానికి కారణమయ్యే అంటు వ్యాధులలో క్షయవ్యాధి ఇప్పటికీ ప్రథమ హంతకుడిగా ఉందని గుర్తు చేస్తుంది. క్షయవ్యాధి నయం చేయగల మరియు నివారించగల వ్యాధి అయినప్పటికీ,క్షయవ్యాధి నియంత్రణకు అత్యంత ఖర్చుతో కూడుకున్నది క్షయ అనేది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్,ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది.క్షయ వ్యాధి దగ్గు,తుమ్ము మరియు ఉమ్మివేయడం ద్వారా గాలి ద్వారా




వ్యాపిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా జనాభాలో నాలుగో వంతు మందికి క్షయ వ్యాధి సోకిందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.తక్కువ మరియు మధ్యతరగతి ఆదాయ దేశాలను టీబీ అధికంగా ప్రభావితం చేస్తున్నప్పటికీ,ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధితో బాధపడుతున్న రోగుల జనాభా 170 కోట్లు,వీరిలో 58.7 కోట్లు ఆగ్నేయాసియాలో నివసిస్తున్నారు.ప్రతి సంవత్సరం 4000 కంటే ఎక్కువ మంది యూరోపియన్లు ఈ అనారోగ్యంతో మరణిస్తున్నారు.భారతదేశంలో, దాదాపు 25,90,000 మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు, అంటే లక్ష మంది భారతీయ జనాభాలో ప్రతి 188 మందికి వ్యాధి సోకింది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 థీమ్ ఈ సంవత్సరం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 యొక్క థీమ్ " అవును! మనం టీబీ ని అంతం చేయగలం:కట్టుబడి,పెట్టుబడి పెట్టండి,పంపిణీ చేయండి. " ఈ థీమ్ ప్రపంచ నిబద్ధత,పెరిగిన నిధులు మరియు ప్రజారోగ్య ప్రమాదంగా క్షయవ్యాధిని అంతం చేయడానికి తక్షణ చర్య యొక్క అత్యవసర అవసరాన్ని హైలైట్ చేస్తుంది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత క్షయవ్యాధి ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకటి.ప్రతిరోజు 4,400 మందికి పైగా క్షయవ్యాధి కారణంగా మరణిస్తున్నారు.మరియు మరో 30,000 మంది ఈ నివారించదగిన మరియు నయం చేయగల వ్యాధి బారిన పడుతున్నారు.గత దశాబ్ద కాలంలో మొదటిసారిగా టిబి సంభవం మరియు మరణాలు పెరిగాయని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తన ఇటీవలి గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ నివేదికలో హైలైట్ చేసింది.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం చరిత్ర క్షయవ్యాధికి కారణమయ్యే బాక్టీరియా (మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్)ను కనుగొనడంలో డాక్టర్ కోచ్ కనుగొన్న శతాబ్ది వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని,వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సకు మార్గం సుగమం చేస్తూ,వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ప్రతి సంవత్సరం ఈ రోజున కార్యక్రమాలు మరియు వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా,ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకదాని నివారణ జ్ఞానం గురించి ప్రజలలో అవగాహన మరియు వ్యాప్తిని పెంచే లక్ష్యాన్ని సాధించవచ్చు.క్షయవ్యాధి ఉన్న వ్యక్తి ముఖ్యంగా దగ్గు సమయంలో దానిని గాలి ద్వారా వ్యాపిస్తాడు.ఫలితంగా,చురుకైన క్షయవ్యాధి ఉన్న వ్యక్తులు ఇంట్లోనే ఉండాలని మరియు వారు ఇకపై అంటువ్యాధి నుండి బయటపడే వరకు వీలైనంత వరకు ఇతరులకు దూరంగా ఉండాలని వైద్యులు కోరుతున్నారు. గుర్తించడానికి టీబీ యొక్క సాధారణ లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:మూడు వారాల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం రక్తం లేదా శ్లేష్మంతో సంబంధం ఉన్న దగ్గు ఛాతీ నొప్పి, లేదా శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గుతున్నప్పుడు నొప్పి అనుకోకుండా బరువు తగ్గడంఅలసట (సాధారణ బలహీనత)జ్వరం (సాధారణంగా 60-85% మంది రోగులలో)రాత్రిపూట చెమటలు (నిద్రలో అధికంగా చెమట పట్టడం)చలి (తీవ్రంగా వణుకు)వంటి లక్షణాలు ఉంటాయి. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,లక్ష్మి కుమారి, సిరి, సాయి శ్రీ, ఝాన్సీ,ఉపేంద్ర, తరణి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

బైక్ ఆఫ్ బడౌదా / Bank of Baroda
బషీర్‌బాగ్ బ్రాంచ్, నెం. 3-5-822/1 నుండి 4, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029, మొబైల్: 8367788234, మెయిల్ ఐడి: JBASH@bankofbaroda.co.in వెబ్‌సైట్: www.bankofbaroda.com

BOB/VJBASH/SARFAESI/2024-25/ తేది: 20.03.2025

**స్వాధీనతా ప్రకటన SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ బరోడా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు తేది: 05.07.2024న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు/హామీదారులు అనగా మెస్సర్స్ అన్వర్ అండ్ అసోసియేట్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ పార్ట్‌నర్ 1) మొహమ్మద్ అన్వర్ వహీద్ తండ్రి లేట్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్, పార్ట్‌నర్ 2) హుమైరా అన్వర్ భర్త మొహమ్మద్ అన్వర్ వహీద్, పార్ట్‌నర్ 3) మొహమ్మద్ అబ్దుల్ మొయిజ్ తండ్రి మొహమ్మద్ అన్వర్ వహీద్, పార్ట్‌నర్ 4) మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ తండ్రి మొహమ్మద్ అన్వర్ వహీద్‌లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము తేది: 22.06.2024 నాటికి రూ. 34,08,343.47 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనిమిది వేల మూడు వందల నలభై మూడు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను ఏదైనా ఉంటే రికవరీని తీసివేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రుణ బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని 20 మార్చి, 2025న లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే బ్యాంక్ ఆఫ్ బరోడా, బషీర్‌బాగ్ బ్రాంచ్ వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం తేది: 16.03.2025 నాటికి రూ. 35,56,806.33 (రూపాయలు ముప్పై ఐదు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఆరు మరియు పైసలు ముప్పై మూడు మాత్రమే) + దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే రికవరీ తీసివేసి క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**సెక్యూరిటీ ఆస్తి వివరణ**

మొహమ్మద్ అన్వర్ వహీద్ తండ్రి లేట్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్ పేరున ఉండి ఎస్ఆర్ఓ అజంపుర వద్ద రిజిస్టర్ చేయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3793/2001 ప్రకారం హైదరాబాద్, సైదాబాద్, జయానగర్ వద్ద సర్వే నెం. 32/1లో 220చ॥గ॥లు లేదా 183 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 9లోని నివాస గృహము ఎంసిహెచ్ నెం. 16-1-26-9 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి మరియు మసీదు, దక్షిణం: 20 అడుగులు వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 8, పడమర: ప్లాట్ నెం. 10.

ప్రదేశం: హైదరాబాద్ (అజయ్ కుమార్ కె)
తేది: 20.03.2025 చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి

# టీబీ అంతం మనందరి పంతం కావాలి

**ఖానాపురం మార్చి 24 ( నినాదం న్యూస్ ) :** టీబీ అంతం మనందరి పంతం కావాలని , క్షయ వ్యాధి నిర్మూలనను అందరూ భాగస్వామ్యం కావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం వరల్డ్ టీబి డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి అధ్యక్షతన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన సదస్సు ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటారని ఈ దినోత్సవం ద్వారా టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి దానిని అంతం చేయడానికి ప్రోత్సహిస్తారని తెలిపారు. టీబీ వ్యాధి ఊపిరితిత్తుల టీబి ఉన్నవారు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఉమ్మి వేసినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారికి పోషకాహార లోపం ఉన్నవారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వివరించారు. టీబీ వ్యాధి కూడా ఇతర వ్యాధుల లాగా మందులతో నయం అవుతుందని భయపడాల్సిన దాచుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. కాకపోతే ఆరు నెలల వరకు మందులు వాడాల్సి ఉంటుందని తెలిపారు.రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, బరువు తక్కువ కావడం దగ్గులో తెమడ పడటం టీబి లక్షణాలుగా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని అవసరమైతే ఎక్స్ రే కూడా ఉచితంగానే తీస్తారని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఆరు నెలలు పూర్తిగా వాడితే



జబ్బు నయమవుతుందన్నారు. ఆరు నెలలకు నెలకు వెయ్యి చొప్పున పోషణ భత్యం ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.లక్షణాలున్న వారిని వైద్య సిబ్బంది ,అంగన్ వాడి టీచర్స్ ఎవరైనా ప్రోత్సహించి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షల కోసం పంపించాలన్నారు. ఈసందర్భంగా టీబి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య సూపర్ వైజర్ దామోదర్ రెడ్డి ఫార్మసిస్టు శ్రీనివాసచారి హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్ రాంప్రసాద్ రెడ్డి బద్రు నాయక్ సునీత అంగన్ వాడి సూపర్ వైజర్ అంగన్ వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్లకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు

## -రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం నాయకులు



**వనపర్తి ప్రతి నిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** కార్పొరేషన్లకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు, పేదలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జబ్బార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ లు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు-ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.పరమేశ్వర చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్ల బడ్జెట్ తగ్గించి పెట్టారని, ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత పెట్టారని, ఉపాధి హామీకి రూ.300 కోట్లు తగ్గించాలని అన్నారు. సంక్షేమ పథకాలకు కోతలు పెట్టి కార్పొరేట్లకు ఇచ్చే రాయితీలు విపరీతంగా పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, నాయకులు గంధం మదన్, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బిసన్న, పగిడన్న తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ / Union Bank of India
మిర్యాలగూడ-3 బ్రాంచ్ (Sol Id: 12382)- మహబూబ్‌నగర్ రీజియన్
Mobile : 7893012038, e-Mail Id: UBIN0912387@unionbankofindia.bank
Ref:12382/SARFAESIA/Possession Notice/36966679/2024-25 Date: 19.03.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-III బ్రాంచ్ (Sol Id: 12382) వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు తేది: 01.01.2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత/లు, దరఖాస్తుదారు/ రుణగ్రహీత: శ్రీ తోట మహేష్ కుమార్ తండ్రి టి. కృష్ణమూర్తి, చిరునామా-1: ఇ.నెం. 11-230/1, సీతారామపురం, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, చిరునామా-2: ఇ.నెం. 30-350, ఈదులగడ్డ, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, చిరునామా-3: ప్లాట్ నెం. బి-8, అగ్రిగోల్డ్ ఫార్చ్యూన్, యజ్ఞశ్రీ కాలనీ, మిర్యాలగూడ పోస్ట్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్ నెం. 9701311299 & 9246737056. సహ-దరఖాస్తుదారు: శ్రీ కర్నాటి రమేష్ తండ్రి కర్నాటి నారాయణ, చిరునామా: ఇ.నెం. 18-1343, అషోద్‌నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, మొబైల్ నెం. 9866045555 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 2,14,153/- (రూపాయలు రెండు లక్షల పద్నాలుగు వేల నూట యాభై మూడు మాత్రమే) నేటి వరకు వడ్డీ + ఇతర ఛార్జీలు అదనముతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత పైన తెలిపిన బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు 19 మార్చి, 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడ మేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-III బ్రాంచ్ (Sol Id: 12382) వారికి రావలసిన బకాయి మొత్తము రూ. 2,14,153/- (రూపాయలు రెండు లక్షల పద్నాలుగు వేల నూట యాభై మూడు మాత్రమే) నేటి వరకు వడ్డీ + ఇతర ఛార్జీల క్రింద వర్తించును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి షెడ్యూల్**

తెలంగాణ-508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ యజ్ఞశ్రీ కాలనీ, అగ్రిగోల్డ్ ఫార్చ్యూన్ వద్ద సర్వే నెం.లు 608 & 609లలో బ్లాక్ నెం. 30లో 148.33 చ.గ.ల. విస్తీర్ణము గల ప్లాట్ నెం. బి-8లో గల నివాస గృహము యావదాస్తి శ్రీ తోట మహేష్ కుమార్ తండ్రి టి. కృష్ణ మూర్తి కు చెందియున్నది. సరిహద్దులు: తూర్పు: 30'-0" వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. ఎ-8లోని ప్రదేశము, ఉత్తరం: ప్లాట్ నెం. బి-7లోని ప్రదేశము, దక్షిణం: ప్లాట్ నెం. బి-9లోని ప్రదేశము.

తేది: 19.03.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశము: మిర్యాలగూడ మిర్యాలగూడ-III (Sol Id: 12382) బ్రాంచ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివి

## - శాసన మండల సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివని వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రేగొండ మండలం కనిపర్తి ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎల్లంకి బిక్షపతి పదవీ విరమణ సన్మాన సభ పరకాల పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోరంట్ల సంతోషం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంఓ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత బిక్షపతికే దక్కుతుందని అన్నారు సంఘంలో ఎన్నో పదవులు అనుభవించి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పని చేస్తూ ఎల్లంకి బిక్షపతి తన విజయానికి ఇదోదికంగా కృషి చేశారని తెలిపారు ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయం అన్నారు ఈ సందర్భంగా ఎల్లంకి బిక్షపతికి శ్రీపాల్ రెడ్డి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్ద మల్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యారంగంలో బిక్షపతి సేవలు ఎనలేనివి అన్నారు. పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురీ సుబాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమారులు మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం బిక్షపతి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు, పిఆర్టియూలో అంకితభావం గల కార్యకర్తగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు ఈ పదవి వివరణ కార్యక్రమానికి ఎల్లంకి బిక్షపతి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ



కార్యక్రమానికి భాజాపా నియోజక వర్గ ఇంచార్జు డా పగడాల కాళీ ప్రసాద్ రావు, అవోపా రాష్ట్ర నాయకులు డా నాగబండి విద్యాసాగర్, బండి సారంగపాణి, పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, వొంటేరూ చంద్రశేఖర్, న్యాయవాది ఏరుకొండ జయ శంకర్ విద్యా సాగర్, హన్మకొండ జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, భూపాల్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఛైర్మను గొట్టోజు కిష్టయ్య, రేగొండ ఘోరీ కొత్తపల్లి మండల విద్యాధికారులు ప్రభాకర్ రాజు, మల్హార్ మండల విద్యాధికారి లక్ష్మన్ బాబు, మొగుళ్ల పల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ పాల్ రెడ్డి, మాజీ విద్యాధికారి పగడాల ఐలయ్య, సత్యనారాయణ, రేగొండ పిఆర్టియూ మండల అధ్యక్ష కార్యదర్శులు దుస్స సదాకర్, కొమిరెడ్డి మధుకర్ రెడ్డి, చిట్యాల పి ఆర్ టీ యు అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాస్ సూదం సాంబ మూర్తి , పిఆర్టియు నాయకులు మంత్రి లింగమూర్తి, మోడెం రాజేందర్ బాబు, కామిడి సతీష్ రెడ్డి, కోరే భిక్షపతి, డి సాంబరెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి, గోవిందు సత్యనారాయణ, కలకొండ కృష్ణ మూర్తి, కొమ్మిడి రామన్న, మాదంశెట్టి శివ కుమార్, గొల్ల రాజ్ కుమార్, కొండపర్తి హరి ప్రసాద్, అవోపా నాయకులు తమ్మి శెట్టి వెంకన్న, సూర్య దేవర, సదానందం, బోయిని విజయ్, పొగాకుల రాధా కృష్ణ, విజయ్ కుమార్, ఆలూరి రమేష్, గుండ రమేష్, ఎల్లంకి సతీష్, పాకాల రాజేశ్వర్ రెడ్డి, తీగల జగ్గయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భరోసా

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** చనిపోయిన పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భరోసానిచ్చారు.సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు (పిసి-508) కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరైన రూ.8లక్షల చెక్కును శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి, కుమార్తె సాహితి వారి కుటుంబ సభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భద్రత చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్ ఉన్నారు.



# సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకే సీజన్ ధాన్యం కేటాయించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** 2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి వంద శాతం సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు, సివిల్ సప్లై కార్పొరేషన్ మిల్లర్ల నుంచి రావాల్సిన సీఎంఆర్ ధాన్యంపై పౌరసరఫరాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి వంద శాతం సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై కార్పొరేషన్ కు అప్పగించాల్సిన పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా మిల్లర్లు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సీజన్లలో ధాన్యం తీసుకొని ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై కేసులు బుక్ చేసి, ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గత వానాకాలం సీజన్ కు సంబంధించి ఇంకా 59 వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని, ఈసారి వంద శాతం పూర్తి చేసిన వారికే తదుపరి ధాన్యం కేటాయించ బడు తుందని చెప్పారు. అదేవి ధంగా రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు



# రోడ్డు వేస్తామని తవ్వారు.. వదిలి పెట్టారు






## -ఆరు నెలలుగా పట్టించుకోని అధికారులు, కాంట్రాక్టర్లు

## -అధికారులను సస్పెండ్ చేయాలి -అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రజలు నిత్యం ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. రోడ్డు వేస్తామని తవ్వారు.. పట్టించుకోకుండా వదిలిపెట్టారని, ఆరు నెలలైనా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన సోమవారం వనపర్తి మున్సిపాలిటీ డీఈ ని కలిసి రోడ్డు గురించి నిలదీశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో రోడ్డు మంజూరైందని, శ్రీవాణి కళాశాల వెనకాల, చాణక్య స్కూల్ వైపు, యాదవ సంఘం భవనం పక్క రోడ్డుపై మట్టిని తవ్వారని, ప్రజల ఇబ్బందిని పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. మున్సిపల్ ఇంజనీర్ దగ్గరికి వెళ్లిన సమయానికి కార్యాలయంలో ఉండడం లేదని, ఫోన్ ఎత్తడం లేదని, కాంట్రాక్టర్ ఎవరో తెలియడం లేదని ఆయన చెప్పారు. మున్సిపల్ డిఈ ని అడిగితే నాకు తెలియదు నా వర్క్ కాదు అంటూ తప్పించుకుంటున్నాడని, అది పబ్లిక్ హెల్త్ డిఈ కి వస్తుందని, మునిసిపాలిటీ ఏఇ ప్రశాంత్ కు ఈ వర్క్ సంబంధమని చెబుతున్నాడని ఆయన ఆరోపించారు. పబ్లిక్ హెల్త్ డీఈ కి ఫోన్ చేసి వెంటనే రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు వేయకపోవడంతో నిత్యం ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేయించాలని ఆయన కోరారు.

# క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్గి ఉండాలి

**మహాముత్తారం, మార్చి 24(నినాదం):** క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ములుగుపల్లి సబ్ ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆయుష్మాన్ డా. ఉమా వెంకటేష్ అన్నారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డా. ఉమా వెంకటేష్ పాల్గొని మట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ట్యూబ్యర్ క్యూలోసిస్ అనే సూక్ష్మజీ వల్ల ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి ఊపిరితిత్తుల మీద ప్రభావం చూపిస్తుందని పేర్కొన్నారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, బయాలజీ టీచర్ కామిడి సతీష్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సిఆర్పి తోటపల్లి బాబు రెడ్డి, ఆర్ట్ టీచర్ వెంకటేష్, ఏ న్ ఎం శారద, సంధ్యా రాణి, ఆశవర్కర్లు శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు.



**మండల పీహెచ్‌సీలో అవగాహన...**

ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సందీప్ అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మండల తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారిన అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.



# ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమితం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

# ఆధునిక బానిసత్వ దురాచారం అమానుషం !

**(25 మార్చి "అంతర్జాతీయ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" సందర్భంగా)**

ప్రపంచ చరిత్రలో 16 – 18వ శతాబ్ద కాలంలో ఆఫ్రికా నుంచి సెంట్రల్/మిడిల్ అమెరికాకు బలవంతంగా అమాయక ఆఫ్రికన్లను తరలించి బానిసలుగా సంకెళ్లు వేసి, వెట్టిచాకిరీ చేయించిన దుర్మార్గపు ఉదంతాలు అనేకం ఉన్నాయి. ఈ దుర్ఘటన "ట్రాన్స్‌అట్లాంటిక్ బానిసత్వ వ్యాపారం"గా చరిత్ర పుటల్లోకి చేరింది. ఈ విషాదకర ఘటన ప్రభావం నేటికీ ఆఫ్రికన్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. యూఎస్‌లో 01 ఫిబ్రవరి 1865న బానిసత్వాన్ని నిషేధించడం జరిగినప్పటికీ జాతి వివక్ష, బానిస బతుకుల ప్రభావం నేటికీ ఆఫ్రికన్ సమాజంపై పడుతూనే ఉంది. 2007లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 25 మార్చిన "అంతర్జాతీయ ట్రాన్స్‌అట్లాంటిక్ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అమానవీయ బానిసత్వం నేరమని, మానవ హక్కుల ఉల్లంఘనలు ఆక్షేపణీయం అని, జాతి వర్ణ వర్గ వివక్ష దురాచారమని, మనిషిని మనిషిగా చూడడం మన కనీస బాధ్యత అని అవగాహన కల్పించడం జరుగుతోంది. అగ్రదేశాల హోటల్స్, రెస్టారెంట్లు, సెలూన్లు, వ్యవసాయ పనులు, సంగీత కార్యక్రమాల్లో బానిసత్వ దురాచారం నేటికీ కొనసాగుతున్నది.



**భారతంలో బానిసత్వ దురాచారం:**

ప్రపంచంలోనే అత్యధికంగా 39 శాతం ఆధునిక బానిసలు భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ముస్లిమ్ పాలనలో బానిసత్వం పెరగడం, నేటి డిజిటల్ వెలుగుల్లో కూడా బానిసత్వ చీకట్లు కమ్మడం సోచనీయం. 1843లో భారత్ బానిసత్వ చట్టం అమలులోకి రావడం జరిగినా దాని ప్రభావం అంతగా పౌర సమాజంపై పడకపోవడం దురదృష్టకరం. 2018 నివేదిక వివరాల ఆధారంగా ప్రపంచంలో 46 మిలియన్ల బానిసలు ఉండగా, అందులో 8 మిలియన్లు భారత్‌లోనే ఉండడం విచారకరం. వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బాల్య వివాహాలు, బలవంతపు పడుపు వృత్తి, బాల కార్మిక వ్యవస్థ లాంటివి నేటికీ మన సమాజంలో కనిపించడం బాధాకరం. ఇండియాలో ప్రతి వెయ్యి మందిలో ఆరుగురు బానిస చీకటి బతుకులు బతుకుతున్నట్లు తేలింది.

ఇటుక బట్టీలు, చిరు పరిశ్రమలు, వ్యవసాయం, అసంఘటిత రంగాలు, గృహ సంబంధిత పనులు, బాల్య బానిసత్వ దురాచారాల్లో ఆధునిక బానిసత్వ కదలికలు కనిపిస్తున్నాయి. ఆధునిక బానిసత్వానికి అడ్డుకట్ట వేయడానికి కఠినంగా చట్టాల అమలు, ప్రజల్లో చైతన్యం, బడా బాబుల ఆలోచనల్లో మార్పు రావలసి ఉన్నది. ప్రజల ఆకలిని ఆసరాగా తీసుకొని అమానవీయ బానిసత్వ బంధీఖానాలో కట్టిపడేయడం మూర్ఖత్వం, నేర సమానం. అందరం చేయి చేయి కలిపి మానవ హారం పట్టి బానిసత్వ కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్న అమాయక జీవులకు స్వేచ్ఛను కల్పించి బానిసలు కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం, అందరి ముఖాల్లో ఆనంద హరివిల్లులు వికసింపజేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

**డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన**

న్యూఢిల్లీ :

ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...

**"యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు**

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ – ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు.

ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేయా, ఇండియానా– ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

**పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్క,మామిడి పంటలు**
**ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు**

నిజామాబాద్ : వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడిరచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు– అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

# పౌరసరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం

**15 నెలలో అద్భుత ప్రగతి**
**అక్రమార్కులపై ఉక్కుపాదం**
**రూ. 409 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం**
**ఐఐఎం సదస్సులో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్**

**హైదరాబాద్ మార్చి 24:**

ఏడాదిన్నర కాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. పౌరసరఫరాల విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు చేరువ చేశామని , ప్రజా పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించడమే కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుపుతున్నామని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నామని, గత 15 నెలల్లో రూ. 409 కోట్ల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌లోని ఐఐఎంలో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ చౌహాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో చేపపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలను వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతమేరకు వినియోగించుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, వంద శాతం రూట్ ఆప్టిమైజేషన్ మైలురాయిని సాధించి తెలంగాణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలిచిందని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 12 నుంచి 15 కోట్లు ఆదా అవుతుందన్నారు.



పేదప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ పంపిణీ కోసం ఆధునిక చౌక ధరల దుకాణాల (జన్ పోషణ్ కేంద్ర) అమలు మరియు ఈ–పాస్ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు.

వరి ధాన్యం సేకరణలో వాతావరణ అంచనా సాంకేతికతను (Weather Forecast Technology) దేశంలోనే తెలంగాణ తొలిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని, దీనివలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ప్రభుత్వ బియ్యాన్ని (సిఎంఆర్) మిల్లర్ల నుంచి గడువులోగా సేకరిస్తున్నామని , గతంలో బియ్యాన్ని ఎగవేసిన సిఎంఆర్ డిఫాల్టర్లు మరియు బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం వలన రూ. 409 కోట్ల విలువైన బియ్యం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. పిడిఎస్ బియ్యం జప్తు కేసులు 9 రెట్లు పెరిగాయని అన్నారు. నాణ్యమైన తెలంగాణ బియ్యం ఎగుమతి కోసం ఫిలిప్పీన్స్ తో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా బియ్యం ఎగుమతుల్లో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు.

ప్రతినెలా తెలంగాణ ప్రభుత్వం 17వేల రేషన్ షాపుల ద్వారా 89. 52 లక్షల కుటుంబాలకు 1లక్షా 81 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఈ బియ్యం నాణ్యత సరిగా లేకపోవడం వల్ల పేదలు బియ్యం తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదని ఏడాది కాలంగా బియ్యం నాణ్యతను పూర్తి స్థాయిలో మెరుగపరచడం జరిగిందని క్షేత్రస్థాయిలో సిబ్బంది రాజీ పడకుండా నాణ్యమైన బియ్యాన్ని మిల్లర్లనుంచి తీసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నామని ప్రకటించారు.

కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలు, సాంకేతిక పర్యవేక్షణ మరియు రైతు–ఆధారిత చర్యలతో సహా ఆయన అమలు చేసిన సాహసోపేతమైన విధాన పరమైన మార్పులు పౌర సరఫరాల రంగంలో దేశ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఏప్రిల్ 2025 నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో బలవర్ధకమైన సన్న బియ్యం (ఫోర్టిఫైడ్) ప్రవేశపెట్టడం వంటి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అమలు చేయడం ద్వారా ఆహార నాణ్యతను పెంపొందించడము విషయములో మరియు రైతుల శ్రేయస్సు పట్ల ఆయన నిబద్ధతను మరింత నొక్కి చెబుతాయి.

# ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

**ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు**
**విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి**

**న్యూఢిల్లీ, నినాదం:**

ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడిరది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హెవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.



# క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- అవగాహనతో వ్యాధి నిర్మూలన సాధ్యం
- గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాలు చేయాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మార్చి 24 (నినాదం న్యూస్):** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించగలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించు కోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటు వ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చిన పుడు దానికి సంబంధించిన లక్షణా లు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయ కు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుందని, కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయపై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు.

## మిల్లెట్ కౌంటర్ అందుబాటులో ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మార్చి 24, (నినాదం న్యూస్):** మిల్లెట్ కౌంటర్ ప్రతి రోజు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీ ఓకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాల యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కౌంటర్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కౌంటర్ ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా మిల్లెట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. కలెక్టరేట్ కు అనునిత్యం ప్రజలు వస్తుంటారని, అలాగే ప్రభుత్వ సిబ్బంది, కుటుంబ సభ్యులు కూడా వినియోగించాలని మిల్లెట్స్ వినియోగం వల్ల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వ సిబ్బందికి ఈ కౌంటర్ ఉపయోగపడుతుందని, ప్రజలు మిల్లెట్ ఉత్పత్తులను సులభంగా తీసుకోవడానికి కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరంగా ఈ కౌంటర్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లెట్స్ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని, ఈ చర్య రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం

**-అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దిశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రేషన్ డీలర్లు, పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దిశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యం పంపిణీ చేయవద్దని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వం పంపిస్తున్న ఈ సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఇదివరకే రేషన్ డీలర్ల వద్ద ఉన్న దొడ్డు బియ్యం స్టాకును తమ వద్ద ఉంచుకోవాలని, దానికి సంబంధించి తదుపరి సూచనలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ నుంచి డీలర్ల సమక్షంలో మాత్రమే బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్, డీటీలు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## శ్రీ హనుమాన్ రైతు పరపతి సంఘం సమావేశం



**ఖానాపురం మార్చి 23 (నినాదం న్యూస్ ) :** ఖానాపురం మండలం రంగా పురం గ్రామంలో శ్రీ హనుమాన్ రైతు పరపతి , మార్కెటింగ్ సహాయ సహకార పొదుపు సంఘం 11వ వార్షిక సమావేశం మీరాల సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గతంలో నిర్వహించిన లావాదేవీ లను లాభ నష్టాలను సభ్యులకు వివరించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ ధాన్యం విక్రయించిన పదిమంది రైతులను సన్మానించారు. అనంతరం రెండు సంవత్సరాల కాలపరిమితి మేరకు సంఘం కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తక్కలపల్లి బాబురావు ,ఉపాధ్యక్షులు బందారపు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాచర్ల నరేష్ ,సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ , కోశాధికారి ప్రొద్దుటూరి వాసుదేవ్ కార్యవర్గ సభ్యులు కంకల వెంకన్న తక్కలపల్లి సంపత్ రావు చిట్టబోయిన ప్రవీణ్ కూరెల్లి శరభయ్య లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.


## 37వ సారి రక్తదానం చేసిన కానిస్టేబుల్



**వరంగల్ మార్చి24 ( నినాదం న్యూస్) :** బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 37వ సారీ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రామనీల దంపతులు పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ గా ఎన్నో స్వచ్ఛంద ,సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025 ఆదివారం యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తదాన శిబిరం లో 37వ సారి (స్విమ్మర్ రాజు) రక్తదానం చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆలకిద్దాం, ఆలోచిద్దాం, ఆచరిద్దాం, ఆదుకుందాం , జీవిస్తూ , రక్తదానం చేద్దాం, ప్రాణదానం కల్పిద్దాం, మరణిస్తూ, నేత్రదానం చేద్దాం, ఇద్దరి అందులకు చూపునిద్దాం , శరీరదానం చేద్దాం , వైద్య విద్యకు తోడ్పడుదాం , బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం , రక్తదానం చెయ్యండి , ప్రాణదాతలు అవ్వండి నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 20 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది.

## కార్మికులను వేధించడం మానుకోవాలి

**-హెచ్ఎంఎస్ కార్మిక నేతల డిమాండ్**



**చెన్నూర్ మార్చి 24 (నినాదం న్యూస్):** సింగరేణిలో కార్మికులను వేధించడం మానుకోవాలని హెచ్ ఎం ఎస్ కార్మిక నేతలు డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరాంపూర్ డివిజన్ జైపూర్ మండల పరిధిలోని ఇందారం 1ఏ గానిని పలువురు హెచ్ఎంఎస్ నాయకులు సందర్శించి మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆవేదన చెందారు.చీటికిమాటికి బెదిరింపు లెటర్లు ,చార్జిషీట్లు ఇస్తూ కొంతమంది అధికారులు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పని స్థలాల్లోని అనేక సమస్యలను ఈ సందర్భంగా వివరించారు. అర్హత లేని అధికారులు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ పేరుతో కార్మికులను మానసికంగా ఇబ్బంది పెడుతూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కార్మికులను వేధించడం మానుకొని ఉత్పత్తి, ఉత్పాదక,రక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు హెచ్ ఎం ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఎఫ్‌పిఓలతో రైతులకు ఆర్థిక పరిపుష్టి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, మార్చి 24(నినాదం న్యూస్):** రైతు ఆర్థిక పరిపుష్టి చెందాలనే గొప్ప సంకల్పంతో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.నర్సంపేట లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గంలో అత్యదిక ఎఫ్పిఓ లు ఏర్పాటు చేశామన్నారు.కేంద్రం ప్రత్యేక ఎఫ్ పి ఓ మేళ నిర్వహించాలనే ఒక అవకాశం ఇచ్చినప్పుడు 30% ప్రస్తుత వరంగల్ జిల్లాలోనే ఉన్నాయన్నారు.ఈ మద్య ప్రభుత్వం వాటిని నిర్వీర్య పరచడం వల్ల ,ప్రభుత్వం సహకారం లేకపోవటంతో కొన్ని సంఘాలు స్థిరత్వం పొందలేకపోయాయన్నారు.ఐనప్పటికి వరంగల్ జిల్లాలో 57 ఫ్ పి ఓ లలో 18500 మంది రైతులు ఐక్యత కలిగి క్రియాశిలకంగా పనిచేస్తున్నారన్నారు. రైతులు ఆర్థిక పరిపుష్టి కలగాలంటే చిన్న కమతాల వల్ల తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వ్యవసాయ యంత్రికరణ వల్ల వచ్చిందన్నారు. సన్న ,చిన్నకారు రైతులే తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఉన్నారన్నారు.దానివల్ల 20 గుంటల నుండి 2 ఎకరాల లోపు రైతులే ఎక్కువ..వీటి కోసం యంత్రాలు తీసుకురావటానికి ఖర్చు పెరుగుతుందని వివరించారు.ఇందుకు సంబందించి ఖర్చును తగ్గించటం కోసమే ఫ్ పి ఓ లను ఏర్పాటు చేయడం,సకాలంలో దిగుబడిని సాదించడం ప్రదాన ఉద్దేశ్యమని, అంతే కాకుండా శిక్షణ,శాస్త్రవెత్తల ద్వారా సూచనలు తీసుకోవటం, మెలకువలు నేర్చుకోవడం ,పంటల కు వచ్చే తెగుల్లపై శాస్త్ర వెత్తల సహకారం తీసుకోవడానికి వెసలుబాటు ఉంటుందన్నారు.ఎలాంటి గ్యారెంటీ లేకుండా నా బార్డ్ లాంటి బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవటానికి అవకాశం ఉందన్నారు.- పండించిన పంటను మార్కెటింగ్ చేసుకోవటం కోసం కూడా ఈ ఫ్ పి ఓ లు తోడ్పాటునందిస్తాయన్నారు..తక్కువ దరకు పంటను అమ్ముకోకుండా,పంట ఉత్పత్తిని రెండు రెట్ల ఆదాయం పొందేందుకు నిల్వ సామర్థ్యాన్ని ఫ్ పి ఓ లతో ఏర్పాటు చేసుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.రైతులు మరింత సంఘటితమై ఫ్ పి ఓ లు వాల్యూ ఆడెడ్ సర్వీసుల కోసం రుణాలు పొంది,రైతులే వ్యవసాయ అవసరాకు సంబందించిన వాటిచి ఉత్పత్తి చేసే అగ్రీ ఇండస్ట్రీలు నెలకొల్పుకోవటం ద్వారా ఉత్పత్తి చేసిన వాటిని ఎగుమతులు చేసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ దేశంలో ఎలాంటి షరతులు లేకుండా తమ ఉత్పత్తులను అమ్ముకునేలా,ట్రాన్స్ ఫోర్ట్ చేసుకునే చట్టాలు ఉన్నాయన్నారు.ఎలాంటి టాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వెసలుబాటు ఉందన్నారు.విత్తనాల తయారి,సేంద్రీయ ఎరువుల తయారితో పాటు ఇతర ఉత్పత్తులు చేసే విదంగా నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అవకాశం కల్పించామన్నారు. కేసీఆర్ హయాంలో నర్సంపేటలో ఏర్పాటు చేసిన ఫ్ పిఓ లు లోదేశానికే ఆదర్శంగా నిలిచాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ రాహుల్ శర్మ**


**భూపాలపల్లి మార్చి 24, (నినాదం న్యూస్):** ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలపై అందజేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించండి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఉదయం ఏదులకు చేరుకున్న రాచాలకు మాజీ సర్పంచ్ మశన్న ఆద్వర్యంలో బాణసంచా, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు.వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు మాత్రం రెండే ఉండటంతో...శిధిలావస్థలో ఉన్న భవనాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరితగతిన నూతన భవనాలను నిర్మించడంతో పాటు ఒక బోర్ వేయించి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ , ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాండ్ నిర్మించాలన్నారు.తమకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుతం చిన్నంబావి ఫీడర్ నుంచి విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అక్కడి నుంచి కాకుండా చెన్నారం లేదా వనపర్తి ఫీడరుకు కలపాలని కోరారు. అదే విధంగా రాజాపూర్, మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బిటి రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు,



డ్రైనేజీలు తదితర సమస్యలపై మాజీ సర్పంచ్ తదితరులు రాచాలకు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, మిషన్ భగీరథ నీరు వారానికోసారి కూడా రాకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు రాచాలతో మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన రాచాల ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసినా అధికారుల సరైన ప్రణాళిక లేని కారణంగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, తాగునీటి కోసం ప్రత్యేక శాఖ ఉన్న కూడా అధికారుల పట్టింపేదని మండిపడ్డారు.తమ దృష్టికి వచ్చిన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు గువ్వల హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పరశురాం, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వి.వి. గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు.నేటి



ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి రూ. 90 వేల ఆర్థిక సహాయం



**నర్సంపేట, మార్చి 24(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపే మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొండపర్తి కృష్ణమోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విరగడంతో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు. తోటి మిత్రులు,పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కలిసి రూ. 90.వేలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందం కరుణాకర్ రెడ్డి. మెట్టు రమేష్. సాంబయ్య.తోట పవన్. నరిగే శివరాజు. ముంజ జగదీశ్వర్. ప్రదీప్ చౌదరి. బోనగల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**




**భూపాలపల్లి మార్చి 24, (నినాదం న్యూస్):** విధి నిర్వహణలో పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 21 మంది అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే నమ్మకం కలుగుతుందని అన్నారు.

## తాగుబోతులకు అడ్డాగా మారిన రైతు వేదిక



**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)** రైతులు వ్యవసాయంలో తీసుకునే మెలుకువలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించి నిర్ణయం తీసుకునే వేదికగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సహాయంతో గ్రామాల్లో రైతు వేదికలను నిర్మించింది. కానీ పర్యవేక్షణ లోపంతో రైతు వేదికలు తాగుబోతులకు అడ్డాగా మారుతున్నాయి. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.22 లక్షలు వెచ్చించి రైతు వేదికను నిర్మించింది. వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ వ్యవసాయ అధికారులు ఈ రైతు వేదికల్లో ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాల అమలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఈ రైతు వేదికలు ఒక వేదికగా మారాయి. గ్రామంలో రైతులంతా కలిసి రైతువేదికల్లో సమావేశం ఏర్పాటు చేసుకొని వ్యవసాయంలో మెలుకువలు, పొలాలకు వాడే మందులు, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఈ వేదిక అవసరం. కానీ రైతు వేదికలకు పర్యవేక్షణ లేకపోవడంతో అక్కడ మద్యంరాయుళ్ళు మద్యం తాగడం, సీసలు పగలగొట్టడం, ఆకతాయిలు రైతు వేదికలను ధ్వంసం చేయడం తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ అధికారులు, వ్యవసాయ అధికారులు స్పందించి రైతు వేదికలపై నిఘా పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# అర్జీదారులతో గౌరవంగా వ్యవహరించాలి

- ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు సత్వర పరిష్కార చర్యలు
- ప్రజావాణి సందర్భంగా అధికారులను ఆదేశించిన కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి24(నినాదం న్యూస్):** ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి దరఖాస్తులు స్వీకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 99 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు.

వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌నగర్ దోబీఘాట్ స్థలంలో..
# పార్కు ఏర్పాటుచేయాలి

- ప్రజావాణిలో ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ సర్వే నెంబర్ 148 భగత్ సింగ్ నగర్‌లో ఉన్న దోబీ ఘాట్ (మొగుళ్ళకుంట) ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌ను అక్రమంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని తొలగించి ఆ స్థలంలో పార్క్ ఏర్పాటు చేయాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. చేశారు. గత సంవత్సరం నవంబర్ నుండి సుమారు 2వేల గజాల స్థలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు/అమ్మకాలు జరిగాయన్నారు. అక్రమంగా ఆక్రమించుకున్న స్థలంలో అక్రమ రూముల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎఫ్.టి.ఎల్ / బఫర్ జోన్‌లో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. జగద్గిరిగుట్ట పైప్‌లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి, అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే హైడ్రా కమీషనర్‌కు డిప్యూటీ కమిషనర్‌పై ఫిర్యాదు చేస్తామని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద, ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

- గర్భగుడి ద్వారాలను విరాళంగా అందజేసిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 24 (నినాదం న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం ప్రసిద్ద శైవ క్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి-సంధ్యా దంపతులు స్వామివారి అభిషేకం, పూజా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా సొంత నిధులతో 1,20,000 రూపాయలు విలువైన గర్భగుడి ద్వారాలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దేవస్థానం పూజారులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. భక్తుల క్షేమసంతోషాలు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, చిమ్ముల లలిత నరసింహారెడ్డి చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు, అభి శెట్టి రాజశేఖర్, తుపాకుల రాజు, గోపాల్, గణేష్ అప్ప, రమేష్, సింహారెడ్డి, నరహరి, రవీందర్ రెడ్డి,సూర్యనారాయణ, చంద్రశేఖర్, అశోక్, వినోద్, నాగేష్, నల్తూరి యాదగిరి, ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బొంతపల్లి ఆలయం అభివృద్ధికి..
# సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 24 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం దేవాలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకవర్గం, దేవస్థానం పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో దేవాలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందజేశానని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సొంతనిధులతో యుజిడి పనులు ప్రారంభం



**జవహర్‌నగర్, మార్చి 24 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కారింగుల నర్సింగరావు (కేఎన్ఆర్) కాలనీలో సోమవారం కాలనీ ప్రజల సొంత నిధులతో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో యుజిడీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని కేఎన్ఆర్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులతో పాటు తన సహకారంతో యూజి డీ డ్రైనేజీ పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని కాలనీల అభివృద్ధికి ప్రభుత్వ నిధులే కాకుండా ప్రజలుసొంత నిధులను సేకరించి వెచ్చించడం ముదాబావమని తెలిపారు. కాలనీలో 260 మీటర్ల విస్తరణలో శంకుస్థాపన చేసిన శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని పట్టణాలని నగరాలని నగరాలలోని కాలనీలు అభివృద్ధి చెందుతేనే పట్టణం అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం అభివృద్ధి పదంలోకి పయనిస్తుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తమ కాలనీ అభివృద్ధి కోసం కలసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని ఇలాగే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జవహర్ నగర్ అభివృద్ధిపై తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ్, సింగన బాలరాజు, కెవెన్ఆర్ కాలనీవాసులు నంగునూరు అశోక్ గుప్తా, కారింగుల రాజు, పందిరి శ్రీనివాసులు, కూటి కంటి వెంకటేష్ గౌడ్, కందుల శంకర్, రాజు గౌడ్, మోహన్, ఉచ్చంతల రాములు, దుంపల రాములు, భాషెట్టి వీరేష్, సంద్రి గోపాల్, చంద్రమౌళి, రమేష్ చారి, అబ్దుల్లా, యాకమ్మ, మహేశ్వరి, పందిరి పద్మ, కే. పద్మ, మంజుల, యాదలక్ష్మి, మంజుల, అండాలు, లక్ష్మి, స్వరూప, లక్ష్మి మోహన్, కైరున్నిస, తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న..
# మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్‌బెట్టింగ్



- దక్షణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్

**అల్వాల్, మార్చి 24( నినాదం న్యూస్):** మానవ జీవితాలను మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేస్తున్నట్లు దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆర్వీఎం మెడికల్ కళాశాల వద్ద మానసిక వైద్యుల సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా, రాష్ట్ర శాఖ అధ్యక్షులు అశోక్ చందాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై యువత పక్కదారి పడుతుండడం దురదృష్టకరం కాగా, ప్రాథమిక స్థాయి నుండే అవగాహన కలిగిస్తూ వాటి బారిన పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉండడంతో పాటు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ పొందుతున్న మానసిక వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ఈ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో నూతన చికిత్స విధానాలు ఉత్తేజ పరుస్తాయని, అయితే గత మూడేళ్లుగా ఉత్తమ రాష్ట్ర శాఖగా గుర్తింపు పొందడం మంచి పరిణామని స్పష్టం చేశారు. యువ మానసిక వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేందుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మానసిక వైద్యులకు విద్య అవగాహన, వృత్తి నైపుణ్యానికి గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, ఒరిస్సా రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కర్, ప్రముఖ మానసిక డిపుణులు డాక్టర్ ఎర్ర శ్రీధర్, డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ పోరండ్ల కిషన్, డాక్టర్ మన్మోహన్ రాజ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అనిత, డాక్టర్ ఫణికాంత్, డాక్టర్ శరణ్య, కళాశాల సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- జాతీయస్థాయి పోటీలకు సీఆర్పీఎఫ్ విద్యార్థుల ఎంపిక




**జవహర్‌నగర్, మార్చి 24 (నినాదం న్యూస్):** చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు సిఆర్పిఎఫ్ విద్యార్థులు ఎంపిక ఇవ్వడం అభినందనీయమని ప్రిన్సిపల్ డి. అపర్ణ అన్నారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ క్రీడలతో చిన్నారులకు శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని విద్యార్థి దశ జీవితాన్నే మార్చగలరని కాలాన్ని వృధా చేయకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఛత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హరిశంకర్, హెచ్ఎం ఆశాజీకుమార్, ఉపాధ్యాయులు వెంకటరాజు, కిషోర్ కుమార్, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, నయూమ్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్, వినోద్, మన్మధ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఆఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజుకు రూ.60,000/-, జి. లక్ష్మమ్మ కు రూ. 35,000/-ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# హామీలు అమలుకోరితే అక్రమ అరెస్టులా.?

- మల్కాజిగిరి మండల సిపిఎం కార్యదర్శి గుంటిలక్ష్మణ్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి24(నినాదం న్యూస్):** మల్కాజిగిరి మండలంలోని ఆశా వర్కర్స్ తమ సమస్యల పరిష్కారం కొరకై కలెక్టర్ ఆఫీస్ ముందు ఆశ వర్కర్స్ ఆఫీసుల ముందు సంబదిత ఆఫీసుల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని గతంలోనే ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడం జరిగింది. అయితే ఆశా వర్కర్స్ ను నిన్న మధ్య రాత్రి నుండే ఆశ వర్కర్స్ ఇళ్లలోకి పోలీసులు వెళ్లి పసిపిల్లలు ఉన్న తల్లులను కూడా వదలకుండా అక్రమ అరెస్టులు చేసి సంబదిత పోలీస్ స్టేషన్ల లో నిర్బంధించడంపై సిపిఎం పార్టీ నాయకులు కండించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఆశ వర్కర్స్ యొక్క సేవలను గత ప్రభుత్వాలు మొదలు నేటి ప్రభుత్వంలో కూడా అనేక రకాలుగా ఉపయోగించుకుంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి తమ సమస్యలు అధికారులకు విన్నవించు కోవడానికి నిరసన తెలపాలనుకున్న కార్మికులను ఇలా అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం నిరంకుశ చర్యగా భావిస్తున్నాం అని సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ కార్యదర్శి గుంటి లక్ష్మణ్ తెలిపారు. రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి ప్రతి కార్మికుడు తమ హక్కుల కోసం నిరసన తెలిపే హక్కు పొందుపరిచి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా హక్కులను కాలరాస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవ వాస్తవాలు ఆలోచించి ఆశ వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి వెంటనే విడుదల చేయాలని మల్కాజిగిరి సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి గుంటి లక్ష్మణ్ కోరారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి24 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం 140 డివిజన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌కు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ 60000 రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,140 డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్, మోర శ్రీకాంత్ ముదిరాజ్, ఎగొండ చారి, లక్ష్మీపతి, మల్లేష్ గౌడ్,పార్థు,నరేష్,ఇతర నాయకులు హాజరు కావడం జరిగింది.


# పారిశుద్ధ కార్మికుల వేతనాలు పెంచాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** అసెంబ్లీ వేదికగా చేపట్టిన తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పారిశుద్ధ కార్మికుల జీత భత్యాలపై టిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతిగా, మా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఎంతో దాతృత్వంతో నాడు పారిశుద్ధ కార్మికుల జీతాలను 7000 నుంచి 12 వేలకు పెంచామన్నారు. 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేల రూపాయలు ఇస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఎంత ఏరియా బతుకమ్మ సాంగ్ ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల జీతాలను 18 వేల రూపాయలకు పెంచాలని కోరారు. రోడ్లను యంత్రాల ద్వారా ఊడిచేందుకు రామ్కీ సంస్థకు పనులను అప్పజెప్పినా, అది ఆచరణలో సాధ్యం కాలేదు. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారు. ఈ విధానాలు ఎంతవరకు సమంజసమని అసెంబ్లీలో ప్రస్తావించారు.


# కోర్టు మరమ్మతు పనులు ప్రారంభం



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 24 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కామ్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సంబంధించిన మరమ్మతు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, విష్ణువర్ధన్ రెడ్డి, డి.శ్రీధర్ రెడ్డి మెంబర్స్, అడ్వకేట్స్ మాట్లాడుతూ... శాశ్వత భవనం ఏర్పాటయ్యే వరకు తాత్కాలికంగా ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కోర్టు నాలుగు పోలీస్ స్టేషన్లో 3 మండలాలను కలుపుకొని జూనియర్ సివిల్ జడ్జి -కామ్- జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... జిన్నారం మండల కేంద్రానికి కోర్టును తీసుకురావడానికి తన వంతు కృషి తను చేశానని మూడు మండలాలను నాలుగు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న కేసులను జిన్నారం మండల కేంద్రంలో పరిష్కరించుకోవడానికి దోహద పడుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి కేసులతో ఇబ్బంది పడుతున్న వారికి దూర ప్రయాణాల చేయలేక ఇబ్బంది పడుతున్న వారికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి. జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్. అడ్వకేట్లు శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్, ఏ శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకిషన్ ఏజీపీ సుధాకర్, మధుశ్రీ, నాగరాజు, సాయి, రామకాంత్ వెంకట్రామిరెడ్డి. నాయకులు మ్యాథరి శంకరయ్య కోరాబోయిన నరేష్ యనగండ్ల నరేందర్ ప్రతాప్ రెడ్డి కోటేష్ గౌడ్ పల్నాటి భాస్కర్ రాజిరెడ్డి గోకర్ వెంకటేష్ ప్రవీణ్ వడ్ల నరేష్ యాదగిరి కంది ప్రవీణ్.వెంకటేష్ అశోక్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్య పరిష్కరించండి


- ప్రజావాణిలో జలమండలి జీఎంకు కార్పొరేటర్ ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్కానిగూడ అయ్యప్ప కాలనీలో, మహదేవపురంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సోమవారం ఐడిపిఎల్ జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో డివిజన్ కార్పొరేటర్, బిజెపి నాయకులు రావుల శేషగిరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప కాలనీవాసులు, మహదేవపురం కాలనివాసులు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యకు పరిష్కారం చూపెట్టాలని వినతిపత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మహదేవపురం మెట్కాని గూడ టీ బ్లాక్ ప్రెసిడెంట్ మధిరాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో మౌలిక వసతులు కల్పించాలి

- కార్పొరేటర్ సునీత రాముయాదవ్



**అల్వాల్, మార్చి 24 (నినాదం న్యూస్)** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ లో మౌలిక వసతులు కల్పించాలని ఉప కమిషనర్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఇచ్చారు సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ రాజు సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపడతారని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను ఎంఎల్ఏ సత్యం సందర్శించి భరోసా కల్పించాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డితో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించలేదని దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 169 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో చలివేంద్రం ప్రారంభం



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈచలి వేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీ చరణ్ పాల్గొన్నారు.

## శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థలాన్ని కాపాడండి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అమ్మ వెంకటేష్ యాదవ్



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 647 లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని 633 సర్వే నెంబర్ పేరుతో దొంగ పట్టా చేయడం జరిగిందని దీనిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ కు గతంలోని ఫిర్యాదు చేసినట్లు వెంకటేష్ తెలిపారు. సర్వే నెంబర్ 647 గల రెండు ఎకరాల భూమి ఏ విధంగా తప్పుడు సర్వే నెంబర్ల తో రిజిస్ట్రేషన్ చేశారో అలాగే 647 సర్వే నెంబర్లు దాదాపు నాలుగు ఎకరాల భూమి దొంగ రిజిస్ట్రేషన్ పలు అనుమానాలకు తావు ఇస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడం స్థలం ఒక దగ్గర ఉంటే సర్వే నెంబర్ మరొక దగ్గర ఉన్న స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం దారుణమని ఇలాంటి భూకబ్జాలు జమ్మికుంట పట్టణంలో చాలా చోట్ల జరుగుతున్నాయని వెంటనే కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూములపై సర్వే చేయించాలని వెంకటేష్ యాదవ్ కోరారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసినటువంటి పత్రాలను కలెక్టరు కి సమర్పించి వీటి పైన తక్షణమే సంబంధిత అధికారులను ఆదేశించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడి అవసరమైతే ఆ స్థలాన్ని గూడు లేని పేద ప్రజలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ నిర్మాణం పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ కోసం గత ప్రభుత్వం 10 కోట్లు కేటాయించిందని, ఇప్పటికీ 20 శాతం వరకు కూడా పూర్తయిందని వెంటనే పూర్తయ్యేలా చేసి క్రీడా కారులకు మంచి క్రీడా మైదానాన్ని అందించాలని హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన నియోజకవర్గ సమస్యలతోపాటు 4అంశాలు మా ట్లాడారు. కమలాపూర్ మండలంలో కూడా కోటి 75 లక్షలతో బస్టాండ్ నిర్మాణం జరిగిందని, కోటి రూపాయలు కేటాయిస్తే పూర్తిస్థాయిలో బస్టాండ్ నిర్మాణం అవుతుం దన్నారు. అలాగే ఉప్పల్లో 45 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టా మని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని రెండుసార్లు ఇక్కడ నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి పార్లమెంటుకు పంపినప్పటికీ రైల్వే బ్రిడ్జి కట్టకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు.

## గ్రామ స్థాయి నుండి జాతీయస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలి




**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమము, ఒక సంవత్సరం కాలం పాటు ప్రతి గ్రామాన్ని, వార్డు, డివిజన్, మండలంలోని ప్రతి గడపను తడుతూ జరిగే దేశవ్యాప్త పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా నేడు మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయం (ఇందిరా గార్డెన్స్లో) జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ సమావేశానికి సి డబ్ల్యూ సి మెంబర్, ఏఐసీసీ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డిగ ముఖ్య అతిథిగా హాజరుకాగా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , జిల్లా స్థాయి మరియు ఈ కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాలసమన్వయ కర్తలుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, పటేల్ రమేష్ రెడ్డి, ఎన్గాల వెంకట్రామిరెడ్డి కరీంనగర్ హుజురాబాద్ శాసనసభ, స్థానా లకు పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్ బాబు, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ హాజరైనారు..మొదట కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణుల తో ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం జిల్లా సమన్వయకర్త రుద్ర సంతోష్ సమావేశానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ఎల్ఈడి స్క్రీన్ మీద పవర్ పాయింట్ ప్రజెం టేషన్ చేస్తూ వివరించారు.మొదట చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , సమన్వయ కర్తలు నమిండ్ల శ్రీనివాస్, ఏఐసిసి ఆదేశాల మేరకు జామిన స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలో జి ల్లాని ప్రథమ స్థానంలో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తామని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడబ్ల్యుసి మెంబర్ ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన పార్టీ శ్రేణులను అభి నందిస్తున్నాను. మీ అందరి కష్టంతోనే పార్టీ అధికారంలోకి వచ్చింది జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా తెలం గాణ మొదటి స్థానంలో ఉండేది.రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ప్రారంభించిన డిజిటల్ మెంబర్షిప్లో దాదాపు 42లక్షల సభ్యత్వం చేసి తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు ఆరెపల్లి మోహన్, బొమ్మ శ్రీరామ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రావణ్ నాయక్, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ను కలిసిన ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** నూతనంగా కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్గా నియమితులైన గౌస్ అలం ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో తో సత్కరించి మొక్క తొట్టి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ యువజన కాంగ్రెస్ నేతలు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృప సాగర్, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, కరీంనగర్ పట్టాన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరీ విశాల్, కరీంనగర్ రూరల్ మండల అద్యక్షులు గట్టు ప్రశాంత్ గౌడ్, యువజన కాంగ్రెస్ నేతలు అర్జున్ గౌతం రెడ్డి, జప శ్రవణ్ రెడ్డి, తదితరుల ఉన్నారు..

## మున్సిపల్ కమిషనర్గా ఆల్లె మారుతి



**కోరుట్ల నినాదం న్యూస్ (మార్చ్ 24) :** కోరుట్ల మున్సిపాలిటీ కమిసర్ గా అల్లె మారుతి ప్రసాద్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆ యన ఈ సందర్భంగా మాట్లాడు తూ కోరుట్ల పట్టణంలో 100 శాతం ఘర్ పట్టి కట్టి జిల్లాలో మొదటి స్థానం వచ్చే విధంగా కృషి చేస్తానని, మున్సిపల్ వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటి కప్పు డు తీరుస్తానన్నారు. కమిషనర్ మారుతి ప్రసాద్కు మున్సి పల్ సిబ్బంది పూల బొకె ఇచ్చి కోరుట్ల మున్సిపల్కు స్వాగతం తెలిపారు.

## తనుగులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్) :** 2010 -11 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సుమారు 15 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకొని ఒకరికొకరు ఆలింగలనం చేసుకొని ఆత్మీయత పంచుకొని ఆనందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారో తెలియదు ,ఊరుకోకరు ఉద్యోగ రీత్యా, కుటుంబ బాంధవ్యాల రిత్యా, బాధ్యత తో సతమతమయ్యే మిత్రులంతా 15 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో ద్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి తలపై మొట్టికాయలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రౌతు సంపత్ కుమార్ ,ఆకిన పెల్లి వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, తిరుపతి,సమ్మయ్య,మారేపల్లివిజయ కుమారి, భాగ్యలక్ష్మి, రమాదేవి పూర్వ విద్యా ర్థులు జక్కె స్పందన, చెట్టి అనూష, భూపతి స్వాతి, రావుల దివ్య ,పుప్పాల మధుకర్, మాట్ల లవీశ్వర్, ప్రశాంత్ ,రాకేష్ , సురేష్, సాగర్, ప్రవీణ్ ,హరీష్, లింగమూర్తి, సృజన,, మౌనిక తేజశ్రీ ,సునీత ,శిరీష, రమాదేవి ,మాలతి, మురళి, దేవేందర్, రమణ పాల్గొన్నారు.

## కరెంటు పోకుండా చర్యలు చేపట్టాలి

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నందున కొన్ని జిల్లాలలో కరెంటు గంటలకు కొద్ది పోవడంతో చదువుకోడానికి విద్యార్థులకు ఇబ్బంది అవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం ,రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు కరెంటు పోకుండా ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ కోరారు.కరీంనగర్ జిల్లాలో శనివారం కరెంటు పోవడంతో విద్యార్థులకు చదువుకోడానికి చాలా ఇబ్బంది ఏర్పడిందన్నారు. అలాగే ఎస్సీ గురుకులాల్లో జనరేటర్ లు లేక పోవడంతో, ఉన్న పని చేయకపోవడంతో పదవ తరగతి విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఇకముందు కరీంనగర్ జిల్లాలో పరీక్షలు అయిపోయేంతవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా కోరారు.

## మూడవసారి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన దేవేందర్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** వరల్డ్ టిబి డే ను పురస్కరించుకొని టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం ఆధ్వర్యంలో హైదరాబాద్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో జమ్మికుంట టిబి సూపర్ వైజర్ లిపడిదం దేవేందర్ రెడ్డి సీనియర్ టిబి ట్రీట్మెంట్ సూపర్ వైజర్ వరుసగా 3వ సారి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు. 2015 సంవత్సరం నుండి జమ్మికుంట, ఇల్లంద కుంట, వీనవంక మండలాల్లో టిబి పేషంట్స్ కు మెరుగైన సేవలు అందిస్తూ టిబి వ్యాది నిర్మూలన కొరకు చేస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. వీరిని రాష్ట్ర స్థాయి అవార్డ్ కు ఎంపిక చేయడం పట్ల పలువురు స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## కష్టమర్లకు రుచికరమైన భోజనాన్ని అందించాలి

### రాజారాణి రెస్టారెంట్ ప్రారంభించిన వొడితల ప్రణవ్





**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని మోత్కుల గూడెం చౌరస్తాలో సమీపంలో నాగండ్ల సంపత్కు చెందిన రాజారాణి రెస్టారెంట్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియో గదారులకు రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. 99 రూపాయలకే రుచికరమైన బిర్యాని అందించనున్న రాజారాణి హోటల్ యజమాని ప్రణవ్ తక్కువ ధరలో నాణ్యమైన భోజనాన్ని కష్టమర్లకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా ధర తక్కువ అయినప్పటికీ నాణ్యత విషయంలో తేడాలు రాకుండా చూసుకోవాలని ముఖ్యంగా హోటల్లో శుభ్రత పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య,పత్తి కృష్ణారెడ్డి పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ గుడెపు సారంగపాణి సాయిని రవి మొలుగూరి సదయ్య పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి రావి కంటి రాజ్ కుమార్ శ్రీపతి నరేష్ గౌడ్ పొనగంటి రాము పొనగంటి సారంగం ఎగ్గేటి సదానందం పెద్ది కుమార్ పరుషరామారావు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రుచికరమైన భోజనంతో కష్టమర్ల మన్ననలు పొందాలి....**

**మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు..**

జమ్మికుంట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనగా రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లు వచ్చే విధంగా నాణ్యమైన భోజనాన్ని అందించి మంచి పేరు తెచ్చుకోవాలని హోటల్ యజమాన్యాన్ని వారు అభినందించారు. బిజెపి నాయకులు ఆకుల రాజేందర్ జీడి మల్లేష్ కొలగాని రాజు పల్లపు రవి మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని తద్వారా వారు అందులో నైపుణ్యం సాధించి నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి గణిత ఒలింపియాడ్ లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషాత్మకంగా తెలుపాలని తద్వారా వివిధ అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని మరియు వివిధ స్థాయిలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని చెప్పారు.విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పించి మరియు విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తూ విజయం సాధింపచేస్తూన్నామని చెప్పారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**ఆళ్లపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని మాజి జడ్పిటిసి కొమరం హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామ ముస్లిము సోదరులకు సోమవారం మతసామరస్యానికి ప్రతీకగా హనుమంతరావు రంజాన్ దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు, సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, రైతు సమన్య సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల బాబు, మర్కోడు ముస్లిమ్స్ కమిటి మత పెద్దలు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారెడ్డిపేటలో జోరుగా అక్రమ నిర్మాణాలు

- భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**జిన్నారం/పటాన్ చెరు మార్చి 24 (నినాదం న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అనుమతులు గోరంత నిర్మాణాలు కొండంత అన్న చందంలా వ్యవహరిస్తున్నారు అక్రమార్కులు. నిర్మాణాలను అడ్డుకోవాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదునుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. జరిగే నిర్మాణాలపై మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. కానీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి, భవనానిర్మాణాలు పూర్తయిన అక్రమార్కుల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. అనుమతులు లేకున్నా, వెలుస్తున్న బాహుల అంతస్తులు భవనాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే: ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి లేదు అని కేటీఆర్ అనడం అతని రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం కరీంనగర్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడిన మాట లను చూసి ప్రజలను నవ్వుకుంటున్నారని సంపత్ రావు తెలిపారు.2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుందని, కానీ బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదని, అనేక సీట్లలో డిపాజిట్ కూడా రాలేదనే విషయం కేటీఆర్ మర్చిపోయినట్టున్నాడని సంపత్ రావు చురకంటించ్చాడు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు లేక ఎన్నికల నుండి తప్పుకున్నదని ఘాటుగా విమర్శించారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పట్టభద్రులు, టీచర్స్ స్థానాలను రెండింటినీ గెలవడం జరిగిందని ఈ విషయాన్ని మర్చిపోయి కేటీఆర్ మాట్లాడడం దుర్మార్గం అని మండిపడ్డాడు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఉనికి కోల్పోతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ పార్టీ నామరూ పాలు లేకుండా పోయే పరిస్థితి కనబడుతుందని, అదే డిప్రెషన్లో కేటీఆర్ మాట్లాడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంపత్ రావు తెలిపారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు



**కోదాడ మార్చి 24(నినాదం న్యూస్):** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హిందూ ముస్లింలు ఐకమత్యతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజా, షేక్ మౌలాలి, గౌని శ్రీనివాస్ గౌడ్, ఒంటి పులి శ్రీను, అలవాల వెంకట్, కృష్ణయ్య, రాజన్న, లిక్కి మోహన్ రావు, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఈ పండు అత్యంత ఖరీదు..

**తినాలంటే ఆస్తులమ్ముకోవాల్సిందే..!**
**బెనిఫిట్స్ బోలెడు**

**ఈ ఖరీదైన పుచ్చకాయ హొక్కైడో ద్వీపంలోని యుబారిలో పండిస్తారు. దీని ధర అనేక వేల డాలర్లు. ఈ పండు ముఖ్యంగా తీపి రుచి, తక్కువ గింజలు, ఘాటైన సువాసనతో నిండివుంటుంది. యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా, నునుపైన చర్మంతో ఉంటాయి. లోపల గుజ్జు నారింజ రంగులో ఉండి చాలా తీపిగా ఉంటుంది. దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.**

ఈ పండును చుగెన్ సందర్భంగా బహుమతిగా ఇస్తారు. ఈ పుచ్చకాయ ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు. ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి.

యుబారి కింగ్ పుచ్చకాయను కంటాలౌప్, బర్ఫీస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు. ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగస్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.

2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి. 2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది.

ఈ పండు ప్రత్యేకత విషయానికి వస్తే.. ఈ పండు చాలారకాల ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, భాస్వరం, కాల్షియం వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పండు ధర కారణంగా, సామాన్యులు దీనిని తినాలంటే ఆస్తులమ్ముకోవాల్సిందే అంటారు. ప్రపంచవ్యాప్తంగా దీనిని కొనుగోలు చేసే వారు కొద్దిమంది మాత్రమే ఉన్నారు.

# రాత్రి నిద్రకు ముందు..

**గ్లాసుడు పాలల్లో ఇది కాస్త కలిపి తాగారంటే..**

**ఆరోగ్యంగా ఉండాలంటే జీవితంపై కాస్త శ్రద్ధ పెట్టాల్సిందే. రోజువారీ బిజీ షెడ్యూల్ కారణంగా చాలా మంది సరైన సమయానికి తినడం, నిద్రపోవడం గగనమైపోతుంది. చాలా మంది ఈ విధమైన అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా విశ్రాంతి లేకుండా గడుపుతున్నారు. దీంతో కొంతమందికి రాత్రిపూట కనీసం కంటి నిండా నిద్ర కూడా పట్టక ఇబ్బంది పడుతున్నారు. అయితే రాత్రి పడుకునే ముందు పాలలో మఖానా కలిపి తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి, మఖానాను సూపర్ ఫుడ్ గా పరిగణిస్తారు. ఎందుకంటే మఖానాలో ప్రోటీన్, కాల్షియం, యాంటీఆక్సిడేంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. రాత్రి పడుకునే ముందు మఖానా కలిపిన పాలు తాగడం వల్ల ఎవరికైనా నిద్ర నాణ్యత మరింత మెరుగుపడుతుంది. అలాగే ఇది ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇది అంత ప్రయోజనకరంగా ఉండదు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..**

### మఖానా పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటంటే..



సెరొటోనిన్, ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనాలు మఖానాలో ఉంటాయి. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బాగా నిద్రపోవడానికి ఉపయోగపడుతుంది. అందుకే రాత్రి పూట దీన్ని పాలతో కలిపి తాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్రలేమి సమస్యలు తగ్గుతాయి. మఖానా, పాలు రెండూ కాల్షియం, భాస్వరం సమృద్ధిగా ఉండే పోషకాహారాలు. ఇవి ఎముకలు, కీళ్ళను బలపరుస్తాయి. ఇది వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రాత్రిపూట మఖానా పాలు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచుతుంది. మధుమేహం, గుండెకు మంచిది. మఖానాలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధి గ్రస్తులకు చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయ పడుతుంది. గుండె ధమనులను శుభ్రంగా ఉంచుతుంది. ఇది చర్మం, జుట్టుకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీఆక్సి డెంట్లు, అమైనో ఆమ్లాలు చర్మాన్ని ప్రకాశ వంతం చేస్తాయి. జుట్టు పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యం మెరుగుపడు తుంది. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది.

### మఖానా పాలతో కలిగే నష్టాలు..

కొంత మందికి మఖానా కలిపిన పాలు ఆరోగ్య సమస్యలను కలిస్తాయి. కడుపు ఉబ్బడం జరుగుతుంది. మఖానాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి దీన్ని ఎక్కువగా తినడం వల్ల మీ కడుపు ఉబ్బరంగా అనిపిస్తుందిఅలెర్జీలకు కారణం కావచ్చు. కొంతమందికి మఖానా తింటే అలెర్జీ తలెత్తి చర్మంపై దద్దుర్లు, కడుపు సమస్యలను కలిగిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు మఖానా తింటే, కేలరీలు తక్కువగా అందుతాయి. అయితే, మఖానాను ఎక్కువమొత్తంలో పాలతో కలిపి తింటే మాత్రం బరువు పెరిగేఅవకాశం.

### మఖానా పాలు ఎలా తయారు చేయాలంటే..

ఒక పాన్ లో నెయ్యి వేడి చేసి, దానిలో మఖానా వేసి తేలికగా వేయించాలి. తరువాత మిక్సర్ గ్రైండర్ లో మఖానాను వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక పాన్ లో పాలు వేడి చేసి, దానిలో యాలకుల పొడి, తరిగిన డ్రై ఫ్రూట్స్ వేసుకోవాలి. ఆ తర్వాత పాలలో మఖానీ పొడి వేసి 3-4 నిమిషాలు తక్కువ మంట మీద ఉడికించాలి. రుచి కోసం కాస్త తేనె జోడించి వేడిగా తాగొచ్చు.



# ఎండాకాలంలో ఇది అమృతం..!

## డైలీ ఓ గ్లాస్ జ్యూస్ తాగితే...

**మార్చిలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. మే నెల రాకముందే.. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతుండటంతో జనం అల్లాడుతున్నారు.. తీవ్రమైన ఉక్కపోత.. వేడితో బయటకు వచ్చేందుకు జంకుతున్నారు..వేసవి కాలంలో నిరంతరం పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అప్రమత్తంగా ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.. ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యంగా హైడ్రేటెడ్ గా ఉండటం చాలా ముఖ్యం.. వేసవి కాలంలో కీరదోసకాయ రసం మీ ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.**

కీరదోసలో నీటి కంటెంట్ తోపాటు ఎన్నో పోషకాలు దాగున్నాయి.. వేడి వాతావరణంలో మనం రోజూ దోసకాయ రసం ఎందుకు తాగాలి..? డైటీషియన్లు ఏం చెబుతున్నారు ఈ వివరాలను తెలుసుకోండి..

మెరుగైన హైడ్రేషన్: దోసకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది.. ఈ రసం సూర్యుని వేడి నుండి తప్పించుకోవడానికి గొప్ప మార్గంగా మారుతుంది.

హైడ్రేషన్ అనేది వేసవిలో ఒక సాధారణ సమస్య.. ఇది అలసట తలతిరుగుటకు కారణమవుతుంది. దోసకాయ రసం తాగడం వల్ల శరీరంలో కోల్పోయిన ద్రవాలు తిరిగి భర్తీఅవుతాయి.. ఇవి రోజంతా మిమ్మల్ని తాజాగా ఉంచడంతోపాటు శక్తినిస్తాయి.

శరీరంపై శీతలీకరణ ప్రభావం: దోసకాయ సహజ శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది..

ఇవి శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడతాయి.. వేసవి వేడిలో ఇది ఒక వరంలాంటిది. వడదెబ్బను నివారించడంలో చాలా సహాయపడుతుంది. ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్లో దీన్ని తాగడం అలవాటు చేసుకోవడం మంచిది.

పోషకాలు సమృద్ధిగా ఉంటాయి: దోసకాయ రసంలో హైడ్రేషన్ తో పాటు, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయి.

ఇవి ఎముకలను బలోపేతం చేయడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇది కుకుర్బిటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది వేసవి కాలుష్యం,



కిరణాల వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవ డానికి సహాయపడు తుంది.. మీ చర్మం, కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. మెరుగైన జీర్ణక్రియ బరువు నియంత్రణ: కొన్నిసార్లు, వేయించిన స్నాక్స్ లేదా ఫ్రైలు, పలు ఆహారాలు జీర్ణక్రియను భారంగా చేస్తాయి.



దోసకాయ రసంలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.. కడుపు ఉబ్బరాన్ని నివారిస్తుంది. దీని డీటాక్సిఫైయింగ్ లక్షణాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. దీన్ని తిన్న తర్వాత, మీ కడుపు చాలా సేపు నిండుగా ఉంటుంది.. దీంతో మీరు అతిగా తినడం నుంచి తప్పించుకుంటారు. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి దోసకాయ రసం ఒక సరైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు.



నినాదం మార్కెట్

# ఎండాకాలంలో సోలార్ ప్యానెళ్ల హవా..

**రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు..**



**సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది.**

గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత.

టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది.

గత 10 ఏళ్లుగా బ్రిడ్జ్ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది. తమిళనాడులోని అత్యాధునిక ప్లాంట్‌లో సర్టిఫికేషన్ పొందిన సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తూ, ఈ పథకానికి సాధికారత కల్పిస్తోంది. ఇంకా, 25 ఏళ్ల వారంటీతో కూడిన అత్యుత్తమ నాణ్యత గల సోలార్ మాడ్యూల్స్, సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లతో కస్టమర్లకు అండగా నిలుస్తోంది.

టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు విద్యుత్ బిల్లులను 80 శాతం వరకు తగ్గించడంతో పాటు, 4-7 ఏళ్లలో పెట్టుబడిని వెనక్కి పొందే అవకాశం కల్పిస్తాయి. విద్యుత్ టారిఫ్‌లు సంవత్సరానికి 3-5 శాతం పెరుగుతున్న నేపథ్యంలో, ఈ వ్యవస్థ ఆర్థిక భారం నుంచి రక్షణ అందిస్తుంది. 20కి పైగా ఆర్థిక భాగస్వాముల సహకారంతో సౌర విద్యుత్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కంపెనీ కృషి చేస్తోంది.

# ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి ఉపయోగం..

**సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన బీఎస్ఎన్ఎల్**




భారత టెలికాం రంగంలో ఆయా కంపెనీల మధ్య పోటీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రధానంగా ప్రభుత్వ సంస్థ BSNL వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా, బీఎస్ఎన్ఎల్ కొత్త ఫ్యామిలీ ప్లాన్‌ను అనౌన్స్ చేసింది. దీని స్పెషల్ ఏంటంటే ఒకే రీఛార్జ్‌తో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్ అన్ని పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం అమల్లో ఉంటుందని కంపెనీ తెలిపింది.

ఫ్యామిలీ ప్లాన్

దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.999 ఫ్యామిలీ ప్లాన్, వినియోగదారుల ఆదరణను క్రమంగా పెంచుకుంటోంది. ఈ ప్లాన్ ద్వారా ఒక వ్యక్తి రీఛార్జ్ చేసుకుంటే, మరో ఇద్దరు కూడా దీని సేవలను పొందవచ్చు. ఈ విధంగా, ముగ్గురు కుటుంబ సభ్యులు ఒకే ధరకు సేవలను వినియోగించుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ ప్లాన్ ద్వారా వ్యక్తిగత ప్లాన్‌ల అవసరాన్ని తొలగించి, కుటుంబంలో ఉన్న వారందరికీ సమానమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది.

ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి సేవలు

బీఎస్ఎన్ఎల్ ఫ్యామిలీ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది మూడు వేర్వేరు కనెక్షన్‌లను ఒకే రీఛార్జ్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. దీంతో, వేర్వేరు వ్యక్తుల కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకే ప్లాన్‌లో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఆ క్రమంలో ప్రతి యూజర్‌కు సొంతంగా 75GB డేటా, రోజు 100 ఉచిత SMSలు, అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

వినియోగదారులకు 300 డేటా

రూ.999 ఫ్యామిలీ ప్లాన్‌లో భాగంగా ప్రతి వినియోగదారునికి 75GB డేటా కేటాయించబడుతుంది. అంటే ఇది మొత్తం ముగ్గురికి కలిపి 300GB డేటా లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఒకేసారి వాడటానికి, అలాగే, ప్రతి యూజర్‌కు రోజుకు 100 ఉచిత SMSలు లభిస్తాయి.

అపరిమిత కాలింగ్ సేవలు

ఈ ప్లాన్ మరో ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే అపరిమిత ఉచిత కాలింగ్. ఇది ప్రాథమిక వినియోగదారుకు మాత్రమే కాకుండా, కనెక్ట్ చేయబడిన ఇతర నంబర్లకు కూడా అపరిమిత ఉచిత కాలింగ్ సేవలను అందిస్తుంది. ప్రత్యేకంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఏ రకమైన ఫోన్ బిల్లు లేకుండా కాలింగ్ చేసుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. ఇది ప్రధానంగా టెలికాం ఖర్చులను తగ్గించుకోవాలనుకునే కుటుంబాలకు మంచి ఎంపికగా ఉంటుంది.

# ఏడాదిలో రూ.3.4 లక్షల కోట్లు నష్టపోయిన ఆదానీ గ్రూప్..

2025 ఆర్థిక సంవత్సరం అదానీ గ్రూప్‌కు చాలా అస్థిరంగా ఉంది. గ్రూప్ కంపెనీల షేర్లలో గణనీ యమైన క్షీణత కనిపించింది. ఈ క్షీణతకు ప్రధాన కారణం అమెరికాలో వచ్చిన ఆరోపణలే.

దీనిని అదానీ గ్రూప్ ఎప్పుడూ అంగీకరించలేదు. ఆ తర్వాత కూడా పెట్టుబడిదారులు అదానీ గ్రూప్ షేర్ల పట్ల జాగ్రత్తగా ఉన్నారు. స్టాక్ మార్కెట్ డేటాను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ మార్కెట్ 21 శాతం లేదా రూ.3.4 లక్షల కోట్ల నష్టాన్ని చవి చూసింది. నివేదిక ప్రకారం.. అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. ఈ సంవత్సరం వారి మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో దాదాపు సగభాగాన్ని తుడిచిపెట్టాయి. ఆ తర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉంది. అదానీ గ్రూప్‌లోని ప్రతి కంపెనీ ఎంత నష్టాన్ని చవి చూసిందో తెలుసుకుందాం.


శుక్రవారం మార్చి 21 నాటికి అదానీ గ్రీన్ ఎనర్జీ మొత్తం మార్కెట్ క్యాప్ రూ. 1.46 లక్షల కోట్లు కాగా, మార్చి 28, 2024న, ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజు, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2.90 లక్షల కోట్లుగా నమోదైంది. దీని అర్థం కంపెనీ తన మార్కెట్ క్యాప్‌లో దాదాపు 50 శాతం కోల్పోయింది.

**అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాప్ ఎంత తగ్గింది?**

ఈ సంవత్సరం షేరు ధర 27 శాతం పడిపోయిన గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్, మార్కెట్ క్యాప్‌లో రెండవ అతిపెద్ద క్షీణతను రూ. 94,096 కోట్లకు చేరుకుంది.

అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (APSEZ) కూడా క్షీణతను చూసింది. అదే కాలంలో దాని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 33,029 కోట్లు లేదా 11.40 శాతం తగ్గింది.

అదానీ టోటల్ గ్యాస్ మార్కెట్ క్యాప్ 31.84 శాతం తగ్గింది. అంటే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.32,411.40 కోట్లు తగ్గింది.



అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మార్కెట్ క్యాప్ 18.95 శాతం తగ్గి రూ.14,546.59 కోట్లకు చేరుకుంది. అదానీ యాజమాన్యంలోని సిమెంట్ స్టాక్స్ కూడా క్షీణించాయి. ఏసీసీ, అంబుజా సిమెంట్స్ వరుసగా 23.10%, 15.92% పడిపోయాయి.

అదానీ విల్మార్ (AWL అగ్రి బిజినెస్) 17.35% క్షీణించగా, సంఘి ఇండస్ట్రీస్ 36.84% క్షీణించాయి.

ప్రాంతీయ అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ అదానీ పవర్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 2.11% స్వల్ప క్షీణతను చూసింది.

FY25లో అదానీ స్టాక్ క్షీణతకు విస్తృత స్టాక్ మార్కెట్ బలహీనతతో సహా అనేక కారణాలు కారణమని చెప్పవచ్చు. మార్చి 31, 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఈక్విటీ మార్కెట్ స్థూల ఆర్థిక సవాళ్లు, బలహీనమైన పట్టణ వినియోగం, ట్రంప్ సుంకాల చుట్టూ అనిశ్చితితో సహా భౌగోళిక రాజకీయ నష్టాలను ఎదుర్కొంటుంది. విధానపరమైన అనిశ్చితులు, పెరుగుతున్న ప్రపంచ వడ్డీ రేట్ల కారణంగా పునరుత్పాదక ఇంధన వనరులు, గ్యాస్ వంటి రంగాల విలువలు మెరుగుపడ్డాయి. ఇవి మూలధన ఇంటెన్సివ్ వ్యాపారాలపై ప్రభావం చూపాయి. భారతీయ ఈక్విటీలను అమ్మడంపై రెట్టింపు అయిన విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FII\T) కూడా స్టాక్‌లను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన మూడు త్రైమాసికాలలో అతను ఆరు అదానీ గ్రూప్ స్టాక్‌లలో తన వాటాను తగ్గించుకున్నాడు.

## అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి,మార్చి 24(నినాదం న్యూస్):**
ఆవిష్కర్తగా జాతీయస్థాయి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డిని అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. మండలంలోని కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం,ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,సంబంధిత రైతు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి




**పెద్దపల్లి, మార్చి 24(నినాదం న్యూస్):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-3 సిహెచ్పీ దుర్గాదేవి ఆలయ 25 వ వార్షికోత్సవం

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 24, నినాదం న్యూస్.:**
ఆర్జీ2 ఏరియా ఓసిపి-3 సిహెచ్పీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ 25 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓసిపి-3 సిహెచ్పీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలలో ఈ రోజు మండల పూజలు, చండీ వాహనము, నవగ్రహ హెూమము, బలిప్రదానం, పూర్ణహుతి, కలశ ఉద్వాసన, 108 కలశాల కుంభాభిషేకం, మహా ఆశీర్వచనం మెదలైన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు మరియు ఏరియా ముఖ్య అధికారులు మరియు యునియన్ నాయకులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఓసిపి-3 సిహెచ్పీ కేటాయించిన రవాణా లక్ష్యాలను రక్షణతో అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యలతో జీవించాలని అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, సిహెచ్పీ ఇంచార్జ్ సదానందం, ఎస్‌డి ఇంచార్జ్ జనార్ధన్, ఎస్ఇ పర్వేజ్ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు, యునియన్ నాయకులు శంకర్ నాయక్, రాజరత్నం, ఎల్.ప్రకాష్, దశరతం గౌడ్, సాంబ శివరావ్, ఓసిపి-3 సిహెచ్పీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోశాలకి విరాళం అందించిన గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి,మార్చి24(నినాదం)**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు బొమ్మకల్ కరీంనగర్ లోని కామధేను గో విజ్ఞాన కేంద్రం గోశాలను సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు విద్యార్థులతో కలిసి గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావుని కలిసి గోశాల నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా పిల్లలలో సేవా గుణాన్ని పెంపొందించాలనే ఆలోచనతో బొమ్మకల్ లోని గోశాలని సందర్శించడం జరిగిందని అన్నారు. మన పూర్వీకులు గోవును పవిత్రంగా భావించి సంరక్షించారని,ఈ దిశగా సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి కోరారు.గోవుల సంరక్షణలో భాగంగా మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సేకరించిన రూ.25,016 గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావుకి అందించి, ఈ విరాళాన్ని గో సంరక్షణ, పోషణ, ఆహార సరఫరా కోసం వినియోగించాలని కోరారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఇ టి స్రవంతి, విద్యార్థినీ విద్యార్థులు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బండి సంజయ్ కెసిఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై బీ ఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**చెన్నూర్ మార్చ్ 24 (నినాదం న్యూస్):**



బండి సంజయ్ కేసిఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు తగదని, బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిజెపి హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ మీద చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్, కోటపల్లి జైపూర్ పోలీస్ స్టేషన్ లలో సోమవారం బి.ఆర్.ఎస్ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ బండి సంజయ్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కెసిఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎక్కడపడితే అక్కడ అడ్డుకొని ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఇష్టానుసారంగా మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనమన్నారు.నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించి,కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణకు నిధులు సమకూర్చే ధైర్యం లేని నాయకుడని దూషించారు.కచ్చితంగా ప్రజాక్షేత్రంలో గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ కోటపల్లి జైపూర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంపేస్తామని బెదిరిస్తున్నారు

**-షోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న పట్టించుకోని స్థానిక యంత్రాంగం**

**-హైకోర్టు న్యాయవాది ఇనుముల**



**మంథని మార్చి 24 (నినాదం న్యూస్):**
ఇటీవల దారుణ హత్యకు గురయినా భూపాలపల్లికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి లాగా తనను కూడా చంపేస్తామని బెదిరింపులకు గురి చేయడమే కాకుండా, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ చేస్తూ... పోస్టింగ్స్ పెడుతూ, కామెంట్స్ రాస్తూ మంథనికి చెందిన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరూ రియల్ మాఫియా వ్యక్తులు తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం మంథనిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంథనికి చెందిన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తులు గత ఆరు నెలలుగా వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేయడమే కాకుండా సోషల్ మీడియా లో తన యొక్క వ్యక్తిగత జీవితంతో పాటు, తను ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది వృత్తిపై తన కుటుంబ సభ్యులపైన అనేక మార్లు పరోక్షంగా పోస్టింగ్స్ చేస్తూ ఉండగా, కొందరు మీడియా వారు అతి ఉత్సాహంతో సొంతంగా టైటిల్ పెట్టి రాసిన దానిని లీడ్ తీసుకొని రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు. "ఒకడేమో ఇగ సంగతి చెప్పుడే" అంటూ ఒక్కడూ... మరొకడేమో "చుక్కల్లో కెక్కినాడు "అంటూ ఇక సాంగ్ వేసుడే అని మరొకడు... " మంథనికి వస్తే వెంట తుపాకీ మనిషిని తెచ్చుకో" అని ఇంకొకడు... ఇలా గత ఆరు నెలలుగా రకరకాలుగా తనపై, తన వైకల్యం పై, వృత్తి పరంగా సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేస్తున్న ఇంతకాలం మౌనంగా ఉన్నానని అన్నారు.ఈ నెల 19న భూపాలపల్లి లో దారుణ హత్యకు గురయినా నాగవెల్లి రాజలింగమూర్తి ఘటన తర్వాత నన్ను రకరకాల బెదిరింపులకు గురి చేయడమే కాకుండా ఏకంగా తనపై "భూపాలపల్లి రాజలింగమూర్తి "లాగా ఇక్కడ కూడా అదే కథ పునరావృతం చేస్తామని, తరువాత టార్గెట్ తానే అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్స్, కామెంట్స్ పెట్టడం జరిగిందని అన్నారు. కాగా సోషల్ మీడియా పై నిఘా ఉందని, తప్పుడు పోస్టింగ్స్ చేస్తే కేసులే కాకుండా పి. డి. యాక్ట్ పెడతామని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చే యంత్రాంగం గత ఆరు నెలలుగా తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోల్స్ పై స్థానిక యంత్రాంగం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. రాష్టంలో ప్రభుత్వం మారిన తర్వాత కూడా తనకున్న పాత శత్రువులతో పాటు కొత్తగా తయారయినా శత్రువులు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఇంకా వారే అధికారంలో ఉన్నట్టు అనేక అక్రమాలు చేస్తున్నారు. వారికి స్థానిక యంత్రాంగం కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిపై గౌరవ హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యం ఇంకా పెండింగ్ లో ఉన్నందున, భూమిని డెవలప్ తీసుకున్న కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తుల వలన కూడా తనకు ప్రాణ భయం ఉందన్న విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.తనకు, తన కుటుంబ సభ్యులకు ఎలాంటి హాని జరిగిన పూర్తి భాద్యత స్థానిక యంత్రాంగం తో పాటు పరోక్షంగా మాఫియా కు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయాలనుమంథని ప్రాంత ప్రజలు గమనించాలని కోరారు.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో టీ బీ పై అవగాహన

**ధర్మారం మార్చ్ 22 (నినాదం న్యూస్) :**
మండలంలోని పత్తిపాక గ్రామంలో నెహ్రూ యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఈరోజు టీవీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు అనుదీప్ సుస్మిత గౌతమ్ లు మండలంలోని మణికంఠ హై స్కూల్ లో మరియు పత్తిపాక గ్రామంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యాధిపై డాక్టర్ అనుదీప్ సుస్మిత మాట్లాడుతూ ముందుగానే ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే పూర్తిగా నిర్మూలించవచ్చని అలాగే ఇమ్యూనిటీ పవర్ తక్కువ ఉన్నవారిని తొందరగా ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. నంది మేడారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ వ్యాధికి పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తామని ఎవరైనా అనుమానితులు ఉన్నట్లయితే వచ్చి పరీక్షలు చేయించుకోవాలని , మందులు కూడా ఉచితంగా ఇస్తామని ఆయన అన్నారు. టిబి హారేగా దేశ్ జితేగా అని ప్రపంచ టీ. బి డే సందర్భంగా ప్రజల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లతో పాటు




గ్రామపంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్, హెచ్ఈఓ నరసింహారెడ్డి, ఎం ఎల్ హెచ్ పి శ్రీలత, ఏ నేమ్ లక్ష్మి, యువశక్తి యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మహేష్ కార్యదర్శి ఆదర్శ్ సిద్ధార్థ రాజశేఖర్ , త్రినేష్ ,రాకేష్ ఇర్ఫాన్ రాహుల్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**సుల్తానాబాద్, మార్చి 24(నినాదం న్యూస్):**
మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులని పె ద్దపల్లి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్లో పవిత్ర రం జాన్ మాస ఉపవాసాల సందర్భంగా 9వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తొర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు కేవలం ఒక ఉపవాస విరమణ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది మత సామరస్యానికి, సా మాజిక ఐక్యతకు ప్రతీకన్నారు. మనం మత, భా ష, జాతి భేదాలను మర్చిపోయి ఒక్కటిగా ఉండా లని పిలుపు నిచ్చారు. అలాగే మతపరమైన కా ర్యక్రమాలు సమాజంలో శాంతిని, ఐక్యతను పెం పొందించేందుకు దోహద పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,



కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు







**ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్, మార్చ్ 24(నినాదం న్యూస్):**
విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా క్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండ ల కేంద్రంలోని ఆల్ ఫోర్స్ జెన్ నెక్స్ పాఠశాలలో సమ్మోహనం వార్షికోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ముందుగా వేదికను అలంకరించిన అ తిథులచే జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన అనంత రం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి ద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మా ట్లాడుతూ, ఆల్ ఫోర్స్ పాఠశాలలు విద్య బుద్ధు లతో పాటు వివిధ క్రీడారంగాలలో సాంస్కృతిక కార్యక్రమాలు తోపాటు మేధాశక్తిని పెంపొందించే పోటీలను నిర్వహిస్తూ సంస్కృతి సంప్రదాయా లను తెలియజేసే పండుగ వేడుకలను నిర్వహి స్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు పయనించే విధంగా విద్యాబోధన చేపడుతూ వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వారితో పాటు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్స్, స్థా యిలో తమ పాఠశాల విద్యార్థులు నేడు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉ న్నత స్థితికి తీసుకువచ్చే విధంగా తమ పాఠశా లలో విద్యాబోధన కొనసాగుతుందని ప్రతి విద్యా ర్థి పైన శ్రద్ధ కనపరుస్తున్నామన్నారు. ప్రతి సంవ త్సరం రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తూ చక్కటి స్థాయిలో తమ విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నా రు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి.ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపా ల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సా యిరి మహేందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కందుకూరి ప్రకాష్ రావు, చిలుక సతీష్, ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వి ద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి రామగుండం సీపీ

**చెన్నూర్ మార్చి 23 (నినాదం న్యూస్)** ఫిర్యాదారుల పట్ల మర్యాద నడుచుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జోన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు, గతం జరిగిన సంఘటనల వివరాలు,ఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ప్రాంత లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కోవడం జరిగింది. సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో



మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది తో మాట్లాడి వారి వివరాలు, చేస్తున్న విధులు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.సీపీ గారికి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్ఐబి ఇన్స్పెక్టర్ కర్ణాకర్, చెన్నూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ ఐ శ్యామ్ పటేల్ ఉన్నారు.

## వ్యవసాయ యాంత్రికరణకు దరఖాస్తు చేసుకోవాలి

**మంథని మార్చి 24( నినాదం న్యూస్):** ఆర్థిక సంవత్సరం 2024- 25 గాను ఎస్ ఎం ఏ ఎమ్ పథకం కింద వ్యవసాయ యాంత్రికరణకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంథని వ్యవసాయ సంచాకులు ఎన్. అంజని ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ కింద బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ ,పవర్ టిల్లర్ ,బ్రష్ కట్టర్ ,పవర్ విడర్ రోటవేటర్/కల్టివేటర్లు లు అందుబాటులో ఉన్నాయని దీనికి సంబంధించి సమీప మండల వ్యవసాయ అధికారి దగ్గర దరఖాస్తు చేయాలని తెలిపారు.

## ఎమ్మెల్యే వసూళ్లలో రా 'రాజు'



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి (24):** దేశంలో జీఎస్టీ వసూలు చేస్తుంటే మంచిర్యాల నియోజకవర్గంలో పీ ఎస్టీ( ప్రేమ్ సాగర్ రావు టాక్స్) పర్వం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. సోమవారం కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమర్ మియా సొసైటీలో ఇంటికి 6 లక్షలు, దాదాపు 60 ఫ్లాట్లకు వసూలు చేశారని పేర్కొన్నారు.కలెక్టర్ ఆఫీస్ వద్ద డిసెంబర్ 2023 లో కూల కొట్టిన ఇండ్లు నేడు మరల కడుతున్నారని అక్కడ వారి వద్ద కోట్లాది రూపాయలు వసూళ్లు చేశారని పేర్కొన్నారు.మంచిర్యాల వ్యాపారస్తుల దగ్గర దాదాపు రూ. 40 లక్షలు,ఒక దుకాణం యజమాని బిల్డింగ్ కూల్చకుండా ఉండడానికి రూ.10 లక్షలు మరొక బిల్డింగ్ కూల్చకుండా ఉండడానికి రూ.50 లక్షలు తీసున్నారని తెలిపారు.లక్షెట్టిపేట మరియు హాజీపూర్ మండలలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ల దగ్గర కోట్లాది రూపాయలుఇటిక్యాల చెరువు ఎఫ్టీఎల్ పరిధి అనే నెపంతో రెండు కోట్ల రూపాయలు. సగం ముట్టినాయి ఇంకా సగం ముట్టాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచిర్యాల లో భూమి కొనేవాళ్లు దయచేసి 100 సార్లు ఆలోచించి కొనండి, ఇప్పుడు కొంతమంది గుండాయిజంతోని ,రౌడీయిజం తోని ,కబ్జాలు చేసి, దౌర్జన్యంగా బెదిరించి కొంతమంది అమాయక ప్రజల భూములు లాక్కుంటున్నారు. అట్టి భూములను మీరు కొన్నట్టయితే భవిష్యత్తులో భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. భూకబ్జాదారులను హెచ్చరిస్తున్న ఇప్పుడు బలం, ఉందని అక్రమాలు చేస్తున్నారు, భూకబ్జాలు చేస్తున్నారు, అనుమతులు లేని కట్టడాలు బిల్డింగ్ లు కడుతున్నారు, ఇవన్నీ కూడా రేపు భవిష్యత్తులో కూలగొడతామని హెచ్చరించారు. ఇప్పుడు ఈ గుండాయిజంతో బలైపోతు న్న అమాయకులను ఆదుకుంటామని తెలిపారు.బైపాస్ రోడ్డులో గల ప్రభుత్వ,ప్రైవేటు భూములు, బెల్లంపల్లి చౌరస్తా ప్రైవేటు భూమి, ఉమర్ మియా సొసైటీ లే అవుట్ వర్క్ స్థలంలో కానీ, తిలక్ నగర్ ప్రభుత్వ భూమిలో కానీ, ప్రైవేట్ భూముల్లో కానీ, నస్పూర్ మున్సిపాలిటీలో ప్రేమ్సాగర్ రావు అనుచరుల ప్రభుత్వ భూమి కానీ, ప్రైవేట్ భూములలో కానీ ఎవరన్నా అనుమతులు లేకుండా కొనుగోలు చేసిన, కట్టడాలు కట్టిన 2028 లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కచ్చితంగా వాటిని కూలగొట్టే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఇదే ప్రాంతంలో అక్రమ కట్టడాలను కూడా కచ్చితంగా కూల్చేస్తాం. కోర్టు లో పెండింగ్ ఉన్న భూముల్లో సైతం ఎలాంటి అనుమతి లేకుండా కడుతున్న వాటిని కూడా కూల్చేస్తాం అని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగును కూల కొట్టిన తర్వాత ఎంత ఇనుము మరియు మెటీరియల్ అమ్మితే ఎంత డబ్బు వచ్చిందో దానిని కాంట్రాక్టర్ కి ఇచ్చే డబ్బు నుంచి మినహాయించాలి .అది టెండర్ ప్రక్రియ అయిందా, అదేదీ లేకున్నా పేమెంట్ చేసిన ఎడల అధికారులపై కోర్టుకు పోక తప్పదని తెలిపారు. అలాంటి వారి ఉద్యోగాలు కూడా పోతుంది అని గుర్తుంచుకో వాలన్నారు. తప్పు రికార్డు చేసి ప్రభుత్వ సొమ్మును ఈరోజు ఒత్తిళ్లకు భయపడి అన్యాయంగా అక్రమంగా ఇస్తే భవిష్యత్తులో నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.ఎక్సైజ్ అధికారులను పిలిపించి నాకు అర్జెంటుగా 10 లక్షల రూపాయలు కావాలి అని అడిగితే ప్రతి దుకాణం నుండి 25 వేల రూపాయలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారికి కావాలని అందరిని పిలిపించి అడిగి డబ్బులు ఇచ్చిన అధికారిపై పై అధికారులకు రిపోర్ట్ చేయడం జరుగు తుంది. ఎందరో నిరుద్యోగులు వ్యాపారం చేసుకుంటుంటే వారి దగ్గర డబ్బులు తీసుకోవడం అంటే ఇంత దిగజారారని పేర్కొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్‌చెరు

- సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అన్ని మతాల సారాంశం ఒక్కటే
- ప్రముఖ వక్త బ్రదర్ షఫీ
- ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 24 (నినాదం న్యూస్):** మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులు, అశీర?నాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పవిత్రమాసం పురస్కరించుకుని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త, బ్రదర్ షఫీ పరమత సహనంపై ప్రత్యేకంగా బోధనలు చేశారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ప్రపంచంలోనే భారతదేశం విభిన్నమైనదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు.. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాటర్‌షెడ్ యాత్రను విజయవంతం చేయాలి
### .కలెక్టర్ రాహుల్‌శర్మ



**భూపాలపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్):** ఈ నెల 29న జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపు నిచ్చారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొంది ంచేందుకు ఈ నెల 22 న అదిలాబాద్‌లో మొదలైన యాత్ర 29న మన జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా వాటర్ షెడ్ యాత్ర చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీటి నిల్వలను మెరుగుపరచడం, భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితి రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాలలో నీటి వినియోగంపై ఫోటో ఎగ్జిబిషన్, మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ఆరు టీబీ యూనిట్ కేంద్రాలు

- వైద్యారోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ
- రాందేవ్ హాస్పిటల్‌లో క్షయ నివారణ దినోత్సవం
- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి24,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రాందేవ్ రావ్ హాస్పిటల్లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం 2025 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అదితిగా పాల్గొన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సి ఉమా గౌరీ ప్రసంగిస్తూ జిల్లాలో ఆరు టీబీ యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపీ సెంటర్లు ఆరు ట్రూ నాట్ సెంటర్లు ఒక సి బి నాట్సె సెంటర్‌లో ఉచితంగా తెమడ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీబీ మందులని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, క్షయ వ్యాధి సోకిన వారికి వెయ్యి రూపాయలు డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ పోషక ఆహార నిమిత్తమై ఇస్తున్నామని అలాగే కొత్తగా 4 ట్రూ నాట్ సెంటర్లను జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్ స్టూడెంట్స్ క్షయ నివారణ సిబ్బంది ఆశాలు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే అనుమానితులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో తెమడ పరీక్ష చేయించి త్వరితగతిన మందులు అందించమని సిబ్బంది ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేయడం జరిగినది. అలాగే జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీదేవి నర్సింగ్ స్టూడెంట్స్ ఆశాలు క్షయ నివారణ సిబ్బంది తో క్షయ వ్యాధి నిర్మూలనకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. మెరుగైన సేవలు అందిస్తూ ఈ ప్రోగ్రాం ని నడిపిస్తున్న సిబ్బందికి పురస్కారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శోభరాజ్, జిల్లా ఎంటీపీ ప్రోగ్రాం ఆఫీసర్ డా వై శ్రీదేవి, డి ఐ ఓ డాక్టర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్ పి శిరీష బాలానగర్ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డాక్టర్ మమత డాక్టర్ మౌనిక, డాక్టర్ కమలాకర్ మెడికల్ డైరెక్టర్ రామ్దేవరావు హాస్పిటల్, డాక్టర్ అర్చన ప్రిన్సిపల్ కుముదినీ దేవి నర్సింగ్ కాలేజ్, తదితరులు పాల్గొన్నారు

## వీరభద్ర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాటా సుధా శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 24 (నినాదం న్యూస్):** గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటా సుధా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. వారు మాట్లాడుతూ.... భక్తుల నమ్మకంతో ఆలయ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ప్రజలంతా శాంతి, సంపదలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.

NINADAM CINEMA



## ఉగ్రవాద కదలికలపై అప్రమత్తంగా ఉండాలి
### – రజనీకాంత్

సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు



## ఆమె అందానికి హద్దులు లేవు



## వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు
### హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ

టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.

అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది.ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్ముడు అభిమానులు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741